విలేకరులు కావలెను

మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల
వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189



# మనవార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET
MANA VAARTHA


Telangana | సంపుటి: 1, సంచిక: 136 | volume: 1, Issue: 136 | ఆదివారం 14 డిసెంబర్ 2025 పేజీలు : 8 వెల : 3.00


## హైదరాబాద్‌కు వచ్చిన రాహుల్ గాంధీకి
## సీఎం రేవంత్ రెడ్డి స్వాగతం



**హైదరాబాద్ :** లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ హైదరాబాద్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా శంషాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఆయనకు స్వాగతం పలికారు. రాహుల్ గాంధీ రాష్ట్ర పర్యటనకు రావడంతో రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది.నివిమానాశ్రయంలో జరిగిన స్వాగత కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు పలువురు రాష్ట్ర మంత్రులు, ప్రభుత్వ సలహాదారులు పాల్గొన్నారు. అలాగే తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ సహా పలువురు ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమంలో హాజరయ్యారు.నిరాష్ట్రంలో కొనసాగుతున్న రాజకీయ, సామాజిక పరిణామాల నేపథ్యంలో రాహుల్ గాంధీ పర్యటనకు ప్రాధాన్యత ఏర్పడింది. ఈ పర్యటనలో భాగంగా ఆయన పార్టీ నేతలతో సమావేశాలు నిర్వహించే అవకాశం ఉందని కాంగ్రెస్ వర్గాలు వెల్లడిస్తున్నాయి.నికాంగ్రెస్ పార్టీ పరంగా కీలకంగా మారిన ఈ పర్యటన రాష్ట్ర రాజకీయాల్లో కొత్త చర్చలకు దారి తీసే అవకాశముందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## నూతన సంవత్సర వేడుకలపై
## హైదరాబాద్ పోలీసుల కఠిన మార్గదర్శకాలు



**హైదరాబాద్ :** డిసెంబర్ 31, 2025 అర్ధరాత్రి నుంచి జనవరి 1, 2026 వరకు జరిగే నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో హైదరాబాద్ పోలీస్ కమిషనర్ స్టార్ హోటళ్లు, పబ్‌లు, క్లబ్బులు, బార్లు, రెస్టారెంట్ల నిర్వహణలకు కఠిన మార్గదర్శకాలు జారీ చేశారు. ప్రజల భద్రత, శాంతి భద్రతలు, ట్రాఫిక్ నియంత్రణ దృష్ట్యా ఈ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు.నిటికెట్‌తో నిర్వహించే కార్యక్రమాలు రాత్రి 1 గంట వరకు కొనసాగాలంటే కనీసం 15 రోజుల ముందే పోలీస్ కమిషనర్ కార్యాలయం నుంచి అనుమతి పొందాలని ఆదేశించారు. అన్ని ప్రవేశ, నిష్క్రమణ ద్వారాలు, పార్కింగ్ ప్రాంతాల్లో రికార్డింగ్ సౌకర్యంతో కూడిన సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, సరిపడా సెక్యూరిటీ సిబ్బందిని నియమించాలని పేర్కొన్నారు. దుస్తులు, నృత్యాలు, ప్రదర్శనల్లో మర్యాద పాటించాలనీ, అసభ్యత, నగ్నత్వం ఉండకూడదని స్పష్టం చేశారు.నిసుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం బహిరంగ ప్రదేశాల్లో శబ్ద వ్యవస్థలను రాత్రి 10 గంటలకే నిలిపివేయాలని, ఇండోర్ హాళ్లలో మాత్రమే రాత్రి 1 గంట వరకు అనుమతిస్తూ శబ్దస్థాయి 45 డెసిబెల్స్ దాటకూడదని తెలిపారు. ఆయుధాలు, మత్తు పదార్థాలు, నార్కోటిక్ డ్రగ్స్ పూర్తిగా నిషేధమని హెచ్చరించారు. మైనర్లు పబ్‌లు, బార్లు, జంటల కార్యక్రమాల్లోకి అనుమతించరాదని స్పష్టం చేశారు.నిఅనుమతించిన సామర్థ్యానికి మించి టికెట్లు విక్రయించకూడదని, ప్రత్యేక పార్కింగ్ ఏర్పాట్లు చేసి ట్రాఫిక్‌కు ఆటంకం కలగకుండా చూడాలని ఆదేశించారు. మద్యం విక్రయం ఎక్సైజ్ శాఖ అనుమతించిన సమయానికి మాత్రమే పరిమితమవ్వాలని తెలిపారు. మత్తులో ఉన్న కస్టమర్లను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చేందుకు డ్రైవర్లు లేదా క్యాబ్ సదుపాయం కల్పించడం పబ్‌లు, బార్ల బాధ్యతగా పేర్కొన్నారు. పటాకులు, ఫైర్‌వర్క్స్ ప్రదర్శన పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు.నిఅలాగే, డ్రంక్ డ్రైవింగ్ నేరమని, రక్తంలో ఆల్కహాల్ పరిమితి 30 మిల్లీగ్రాములు మించితే కేసులు నమోదు చేస్తామని పోలీసులు హెచ్చరించారు. మత్తులో వాహనం నడిపితే రూ.10 వేల జరిమానా, ఆరు నెలల జైలు శిక్ష, డ్రైవింగ్ లైసెన్స్ సస్పెన్షన్ లేదా రద్దు వంటి శిక్షలు ఉంటాయని వెల్లడించారు. మైనర్లు వాహనాలు నడిపితే వాహన యజమానులపై చర్యలు తప్పవని తెలిపారు.నిమహిళల భద్రతకు షీ టీమ్స్ నిరంతరం పర్యవేక్షణ చేస్తాయని, మహిళలపై నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి కార్యక్రమంలో 'డిజిగ్నేటెడ్ డ్రైవర్' కాన్సెప్ట్‌ను వివరించి, మద్యం సేవించని వ్యక్తి ఇతరులను సురక్షితంగా ఇంటికి చేర్చేలా అవగాహన కల్పించాలని సూచించారు. ఈ మార్గదర్శకాలను ప్రవేశ ద్వారాల వద్ద, కార్యక్రమ ప్రాంగణంలో స్పష్టంగా ప్రదర్శించాలని హైదరాబాద్ పోలీసులు ఆదేశించారు.

## దివ్యాంగులకు సహాయక పరికరాల పంపిణీ చేసిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



**హైదరాబాద్ :** ఖైరతాబాద్‌లో నిర్వహించిన కార్యక్రమంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి దివ్యాంగులకు సహాయక పరికరాలు, ట్రైసైకిళ్లు, ఈ-ట్రైసైకిళ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగుల సాధికారత, గౌరవం, సమగ్ర భాగస్వామ్యానికి కేంద్ర ప్రభుత్వం అంకితభావంతో పనిచేస్తోందని స్పష్టం చేశారు.నిపంపిణీ చేసిన ఈ సహాయక పరికరాలు దివ్యాంగులకు స్వతంత్ర జీవనం సాగించేందుకు దోహదపడతాయని, ఆత్మవిశ్వాసం, ఆత్మగౌరవాన్ని పెంపొందిస్తాయని కేంద్ర మంత్రి పేర్కొన్నారు. దివ్యాంగుల్లో అపారమైన ప్రతిభ ఉందని, దాన్ని వెలికి తీసేందుకు అవసరమైన అవకాశాలు, ప్రోత్సాహం, మద్దతు కల్పించడం ప్రభుత్వంతో పాటు సమాజం మొత్తం బాధ్యత అని అన్నారు.నిగౌరవ ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దివ్యాంగుల పట్ల దేశ దృక్పథంలో గణనీయమైన మార్పు వచ్చిందని కిషన్ రెడ్డి తెలిపారు. దివ్యాంగులను దయతో కాదు, హక్కులు కలిగిన పౌరులుగా చూసే విధానాన్ని ప్రభుత్వం బలోపేతం చేసిందని చెప్పారు.నిసామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ అమలు చేస్తున్న ఏడీఐపీ పథకం, రాష్ట్రీయ వయోశ్రీ యోజనల ద్వారా నాణ్యమైన సహాయక పరికరాలు దివ్యాంగులకు అందుతున్నాయని వివరించారు. భవిష్యత్తులో కూడా దివ్యాంగులు సమాజంలో సమానంగా ముందుకు సాగేలా కేంద్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

## నూతన సర్పంచులకు కేటీఆర్ అభినందన



**హైదరాబాద్ :** రాష్ట్రంలో ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ అధికార దుర్వినియోగం, అరాచకాలకు ఎదురొడ్డి నిలిచి అద్భుత విజయం సాధించిన నూతన సర్పంచులకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. పోలీసుల బలప్రయోగం, రాజకీయ కుట్రలను ఛేదించి ప్రజాక్షేత్రంలో గెలిచి నిలిచిన బీఆర్ఎస్ సర్పంచులు ప్రశంసనీయులని ఆయన పేర్కొన్నారు. శనివారం హైదరాబాద్ నంది నగర్‌లోని తన నివాసంలో పలు జిల్లాల నుంచి తరలివచ్చిన నూతన సర్పంచులతో కేటీఆర్ భేటీ అయ్యారు. వందలాది మంది సర్పంచులు, పార్టీ నేతలు హాజరుకావడంతో కేటీఆర్ నివాసం కోలాహలంగా మారింది. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయనడ ప్రజలు ఇప్పటికీ గులాబీ పార్టీ వెంటే ఉన్నారనడానికి ఈ ఎన్నికల ఫలితాలే స్పష్టమైన నిదర్శనమని వ్యాఖ్యానించారు. అధికార కాంగ్రెస్ పార్టీ పోలీసులను అడ్డుపెట్టుకుని బలప్రయోగానికి పాల్పడినా, ఎన్ని అక్రమాలు చేసినా ప్రజలు మాత్రం బీఆర్ఎస్‌ను ఆదరించారని కేటీఆర్ తెలిపారు. తొలి దశ సర్పంచ్ ఎన్నికల్లో బీఆర్ఎస్ మద్దతుదారులు భారీగా గెలవడమే ఇందుకు తార్కాణమని అన్నారు. ప్రజాక్షేత్రంలో పోరాడి విజయం సాధించిన ప్రతి సర్పంచ్ ధైర్యసాహసాలను ఆయన అభినందించారు.నిముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గమైన కొడంగల్‌లోనే బీఆర్ఎస్ పార్టీకి చెందిన సర్పంచులు పదుల సంఖ్యలో గెలవడం కాంగ్రెస్ పాలన పట్ల ఉన్న ప్రజా వ్యతిరేకతకు స్పష్టమైన సంకేతమని కేటీఆర్ వ్యాఖ్యానించారు. కొడంగల్ నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి నేతృత్వంలో గెలిచిన సర్పంచులు కూడా కేటీఆర్‌ను కలిసి అభినందనలు అందుకున్నారు. రానున్న వారం నుంచి పది రోజుల పాటు జిల్లాల వారీగా నూతన సర్పంచులతో భేటీ అవుతూ, వారిని సత్కరించి పార్టీ భవిష్యత్ కార్యాచరణపై దిశానిర్దేశం చేయనున్నట్లు కేటీఆర్ వెల్లడించారు.

## సంక్రాంతి ప్రయాణికులకు శుభవార్త ప్రత్యేక రైళ్లను ప్రకటించిన దక్షిణ మధ్య రైల్వే



**హైదరాబాద్ :** సంక్రాంతి పండగ సందర్భంగా సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికులకు దక్షిణ మధ్య రైల్వే గుడ్‌న్యూస్ చెప్పింది. పండగ సీజన్‌లో ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టుకుని పలు ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు అధికారికంగా ప్రకటించింది. ఈ ప్రత్యేక సర్వీసులు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తో పాటు ఉత్తర భారత ప్రాంతాలకు ప్రయాణించే వారికి ఎంతో ఉపయోగకరంగాఉండనున్నాయి.నిసికింద్రాబాద్అనకాపల్లి మధ్య 07041 నంబర్ ప్రత్యేక రైలు జనవరి 4, 11, 18 తేదీల్లో నడవనుంది. తిరుగు ప్రయాణంలో అనకాపల్లి సికింద్రాబాద్ మధ్య 07042 రైలు జనవరి 5, 12, 19 తేదీల్లో అందుబాటులో ఉంటుంది. అలాగే హైదరాబాద్ గోరఖ్‌పూర్ మధ్య 07075 ప్రత్యేక రైలు జనవరి 9, 16, 23 తేదీల్లో, గోరఖ్‌పూర్హైదరాబాద్ మధ్య 07076 రైలు జనవరి 11, 18, 25 తేదీల్లో నడపనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే తెలిపింది. ఇదే కాకుండా మచిలీపట్నం అజ్మీర్ మధ్య 07274 ప్రత్యేక రైలు ఈ నెల 21న, అజ్మీర్ మచిలీపట్నం మధ్య 07275 రైలు ఈ నెల 28న నడవనున్నాయి. ఈ ప్రత్యేక రైళ్లలో 1ఏసీ, 2ఏసీ, 3ఏసీ, స్లీపర్, జనరల్, సెకండ్ క్లాస్ కోచ్‌లు అందుబాటులో ఉంటాయని రైల్వే అధికారులు వెల్లడించారు.నిఈ రైళ్లు గుడివాడ, విజయవాడ, ఖమ్మం, డోర్నకల్, మహబూబాబాద్, వరంగల్, జమ్మికుంట, పెద్దపల్లి, కరీంనగర్, జగిత్యాల, ఆర్మూర్, నిజామాబాద్, బాసర, నాందేడ్, పర్భని, మన్మాడ్, భుసావల్, ఖండ్వా, భోపాల్, ఉజ్జయిని, రత్లాం, భిల్వారా వంటి కీలక స్టేషన్లలో ఆగనున్నాయి. ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని దక్షిణ మధ్య రైల్వే సూచించింది.

## ఐబొమ్మ రవి కస్టడీలో ఉండగానే 'అఖండ2' పైరసీ ఎలా?



**హైదరాబాద్:** సినిమా థియేటర్లు, మల్టీప్లెక్స్‌లు మితిమీరిన టికెట్ ధరలు, అధిక ధరలకు అమ్ముతున్న స్నాక్స్‌తో సామాన్యుల జేబులను ఖాళీ చేస్తున్నాయని సీపీఐ నేత నారాయణ తీవ్ర విమర్శలు చేశారు. ఈ దోపిడీపై ప్రభుత్వాలు తక్షణమే జోక్యం చేసుకుని థియేటర్ల యాజమాన్యాలను కట్టడి చేయాలని డిమాండ్ చేశారు.నినందమూరి బాలకృష్ణ నటించిన 'అఖండ2' సినిమా విడుదలైన రోజే పైరసీకి గురైన ఘటనపై నారాయణ మీడియాతో మాట్లాడారు. పైరసీకి కారణాలు వ్యక్తులకంటే వ్యవస్థలో ఉన్న లోపాలేనని నారాయణ అభిప్రాయపడ్డారు. టికెట్ ధరలు పెంచుకుంటూ లాభాలు దండుకోవడం సరైన విధానం కాదన్నారు. ప్రేక్షకులపై ఆర్థిక భారం మోపితే వారు ప్రత్యామ్నాయ మార్గాల వైపు మొగ్గు చూపుతారని హెచ్చరించారు.నిఅధిక టికెట్ ధరలే ప్రేక్షకులను థియేటర్లకు దూరం చేస్తున్న ప్రధాన కారణమని నారాయణ విశ్లేషించారు. సినిమా పరిశ్రమ నిలదొక్కుకోవాలంటే ముందు సామాన్య ప్రేక్షకుడి సామర్థ్యాన్ని పరిగణలోకి తీసుకోవాలని, లేనిపక్షంలో పైరసీ వంటి సమస్యలు మరింత పెరుగుతాయని ఆయన స్పష్టం చేశారు.

# రెండో విడత పంచాయతీ ఎన్నికలకు భారీ భద్రత ఏర్పాట్లు

**-సమస్యాత్మక గ్రామాల్లో అడిషనల్ డీసీపీల పర్యవేక్షణనిని1059 కేసుల్లో 7129 మందిని బైండోవర్ విజయోత్సవ ర్యాలీలకు అనుమతి లేదు...**
**క్రిటికల్ పోలింగ్ కేంద్రాలలో పర్యటించిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్‌ని**

**మధిర డిసెంబర్13( మన వార్త):**రెండో విడత గ్రామ పంచాయతీ ఎన్నికలకు 2 వేల మంది పోలీసులతో భారీ భద్రత ఏర్పాట్లను చేపట్టినట్లు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు.రెండో విడత పోలింగ్ కేంద్రాలకు ఇప్పటికే పోలీస్ బలగాలు చేరుకున్నాయని అన్నారు.ప్రజల స్వేచ్ఛకు భంగం కలగకుండా ప్రలోభాలకు తావు లేకుండా ఓటరు పోలింగ్ కు కదిలేలా జిల్లా అధికార యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించి తగిన ఏర్పాట్లు చేసిందని తెలిపారు.ఇప్పటికే మండలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా క్రిటికల్ పోలింగ్ స్టేషన్లలో అడిషనల్



డిసిపిల పర్యవేక్షణలో పోలీసు బలగాలను మొహరించినట్లు తెలిపారు.ఎన్నికలు జరుగుతున్న మండలల్లో స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్, రూట్ మొబైల్ పార్టీలు,5 ఎఫ్ఎస్టీ బృందాలు,15 ఎస్ఎస్టీ బృందాల ద్వారా నిఘా కొనసాగుతోందని పేర్కొన్నారు.డబ్బు,మద్యం ప్రభావాన్ని నియంత్రించేలా చేపట్టిన తనిఖీలలో సరియైన పత్రాలు లేని సుమారు 22 లక్షల రూపాయల నగదు, 12 లక్షల విలువ చేసే మద్యం సీజ్ చేసినట్లు తెలిపారు.అదేవిధంగా ఇప్పటికే 1059 బైండోవర్ కేసుల్లో 7129 మందిని బండోవర్ చేసినట్లు వివరించారు.రెండో విడతల పోలింగ్ లో 77 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను గుర్తించామని, వాటిల్లో నామినేషన్ల దాఖలు ప్రక్రియ నుంచే పోలీసుల నిఘా పెంచామని,గ్రామంలో ప్రతి కదలికపై ఏసీపీ స్థాయి అధికారి ఆధ్వర్యంలో నిరంతరం పర్యవేక్షణ ఉంటుందన్నారు.శాంతిభద్రతల దృష్ట్యా ఆయా ఎన్నికలు జరిగే మండలలో సెక్షన్ 163బి. ఎన్.ఎస్.ఎస్ యాక్ట్ అమల్లో ఉన్న నేపథ్యంలో గెలుపొందిన అభ్యర్థుల విజయోత్సవ ర్యాలీలకు ఎటువంటి అనుమతి లేదని, నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని అన్నారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాలలో పర్యటించిన పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు.

# ప్రశాంతంగా ముగిసిన నవోదయ ప్రవేశపరిక్ష



**మధిర, డిసెంబర్13( మన వార్త):**జాతీయస్థాయిలో నవోదయ పాఠశాలలో ప్రవేశంకోసం నిర్వహించే జవహర్ నవోదయ ఎంట్రన్స్ ఈరోజు మధిర టీవీఎం ఉన్నత పాఠశాలలో ప్రశాంతంగా ముగిసింది.ని ఆంగ్ల,తెలుగు మధ్యమాలలో నిర్వహించిన ఈ పరిక్షకు 178 మంది విద్యార్థులకు, 150 మంది విద్యార్థులు హాజరు అయ్యారని మండల విద్యాశాఖధికారి వై ప్రభాకర్ తెలియజేశారు.ని ప్రవేశ పరీక్ష సజావుగా నిర్వహించడానికి కృషి చేసిన, విద్యార్థుల తల్లిదండ్రులకు, ఇన్విజిలేటర్స్ కు, పోలీస్ అధికారులకు, ఆరోగ్య సిబ్బందికి, ప్రెస్ మిత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ని ఈ పరీక్షలకు పాలేరు నవోదయ నవోదయ విద్యాలయ సమితికి చెందిన టీ జ్యోతి సెంట్రల్ లెవెల్ అబ్జర్వర్ గాను మధిర మండల విద్యాశాఖ అధికారి వై ప్రభాకర్ బ్లాక్ లెవర్ అబ్జర్వ్ గాను పెన్మత్స భీమరాజు సెంటర్ సూపరింటెండెంట్ గాను, పరిక్ష నిర్వాకులుగా మేడేపల్లి శ్రీనివాసరావు వ్యవహరించారు.

# నిలువ నీడ లేక రోడ్డుపైనే పడిగాపులు ఎండ, వానలో ఇబ్బందులు

**-అంబేద్కర్ సెంటర్ లో బస్ షెల్టర్ లేక ఇబ్బంది పడుతున్న ప్రయాణికులు...**

**మధిర, డిసెంబర్ ( మన వార్త ):**మధిర పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద బస్సు షెల్టర్ లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు. మధిరకు ప్రధాన కూడలిగా ఉన్న ఈ ప్రాంతం విజయవాడ,నందిగామ, మీనవోలు ఎర్రుపాలెం, తదితర ప్రాంతాలకు ప్రతిరోజూ వందలాది మంది ప్రయాణిస్తుంటారు. అయితే, బస్సు కోసం ఎదురుచూసే సమయంలో కనీసం నిలబడేందుకు నీడ లేక రోడ్డుపైనే పడిగాపులు కాయాల్సిన పరిస్థితి నెలకొంది.నినిఎండాకాలంలో మండుతున్న




ఎండకు తట్టుకోలేక, వర్షాకాలంలో తడిచిపోతూ ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, విద్యార్థులు ఎక్కువగా ఇబ్బంది పడుతున్నారని స్థానికులు తెలిపారు. కొందరు ప్రయాణికులు రోడ్డు పక్కన నిలబడి బస్సు కోసం ఎదురుచూడాల్సి రావడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.నినిఅంబేద్కర్ సెంటర్ చుట్టుపక్కల వ్యాపార సముదాయాలు, కార్యాలయాలు, జనసంచారం ఎక్కువగా ఉన్నప్పటికీ బస్సు షెల్టర్ ఏర్పాటు చేయకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని ప్రజలు విమర్శిస్తున్నారు. గతంలో పలుమార్లు మున్సిపల్ అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఫిర్యాదులు చేసినా ఇప్పటివరకు ఎలాంటి స్పష్టమైన చర్యలు తీసుకోలేదని ఆరోపిస్తున్నారు.నినికనీస సదుపాయాలైన సీటింగ్, నీడ, లైటింగ్‌తో కూడిన బస్సు షెల్టర్‌ను వెంటనే ఏర్పాటు చేయాలని ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి తక్షణ చర్యలు తీసుకుంటేనే ప్రయాణికుల ఇబ్బందులు తీరుతాయని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

# ప్రచారంలో దుసుకుపోతున్న విరభద్రవరం బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి సొలం హోంపతి

**వెంకటాపురం డిసెంబర్ 13 మనవార్త** గ్రామ అభివృద్ధి,మంచి పాలన,పారదర్శకతతో ముందుకు సాగుతు ప్రచారంలో దూసుకుపోతూ ప్రజల ఆశీస్సులు, అభిమానాన్ని సొంతం చేసుకుంటున్న ములుగు జిల్లా వెంకటాపురం మండలం వీరభద్రవరం గ్రామపంచాయతి బీఆర్ఎస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి సోలం హోంపతి.మన గ్రామం మన అభివృద్ధి అనే సంకల్పంతో విజయపథంలో ముందుకు వెళ్తున్న వీరభద్రవరం సర్పంచ్ అభ్యర్థి సొలం హోంపతీ ప్రజల సమస్యలకు పరిష్కారం చూపే విశ్వాసంతో, గ్రామ అభివృద్ధిపట్ల అంకితభావంతో



ప్రచారంలో ప్రతి ఇంటికి వెళ్లి ప్రజల మనస్సులు గెలుచుకుంటూనిప్రచారంలో దూసుకుపోతున్న సర్పంచ్ అభ్యర్థికి అపారమైన ప్రజా మద్దతు లభిస్తోంది.గ్రామ ప్రగతికి కట్టుబడి,సేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న నిప్రజల ఆశలు,అంచనాలకు నిలబడ్డ నాయకత్వం నిరోజురోజుకూ పెరుగుతున్న ప్రజా సపోర్ట్‌తో ప్రచారంలో దూసుకుపోతున్న సర్పంచ్ గెలుపుకు సహకరించగలరని కోరుకున్న నాయకులు మంచర్ల నాగేశ్వరావు,బట్ట నాగేందర్,మంచర్ల నాగరాజు, నాయకులు తదితరులు పెద్ద ఎత్తున సంఖ్యలో పాల్గొన్నారు.

# నూతన పార్లమెంట్ ప్రాంగణంలో పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి



**మంచిర్యాల, డిసెంబర్ 13 (మన వార్త ప్రతినిధి):**నూతన పార్లమెంట్ ప్రాంగణంలో మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలోని మంచిర్యాల పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షులు గుమ్ముల శ్రీనివాస్ మాట్లాడుతూ, దేశ స్వాతంత్రానికి ముందు నుంచే కుల వివక్ష, అంటరానితనం ఉండేదని, సమ సమాజ స్థాపనకై పాటు పడడంతో పాటు, మూఢనమ్మకాలు రాజ్యమేలుతున్న రోజుల్లో ప్రజలను చైతన్యవంతులను చేసి బాల్య వివాహాలను, సతీసహగమనాన్ని, రూపుమాపిన సంఘజీవి మహాత్మ జ్యోతిబాపూలే అని తెలిపారు. అలాగే ఆయన సత్యశోధన్ అనే సంస్థను ఏర్పాటు చేసి ఎంతోమందికి బాసటగా నిలిచారని, తన జీవితాన్ని సమాజానికి అంకితం చేసిన గొప్ప సంఘసంస్కర్తకు సరైన గుర్తింపు బిజెపి ప్రభుత్వం ఇవ్వకపోవడం అంటే బీసీల పట్ల వివక్షగా భావిస్తున్నామన్నారు. జ్యోతిబాపూలేకు సరైన గుర్తింపు ఇవ్వాలంటే నూతనంగా ఏర్పాటు చేసిన పార్లమెంట్ ప్రాంగణంలో మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహాన్ని ఏర్పాటు చేసి బిజెపి ప్రభుత్వం తన చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి నాయకులు చంద్రగిరి చంద్రమౌళి, శాఖ పూరి భీమ్సేన్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజారోగ్య పరిరక్షణ ప్రభుత్వాలదే

**-తెలంగాణ బలహీన వర్గాల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాజలింగు మోతె...**

**మందమర్రి, డిసెంబర్ 13 (మన వార్త ప్రతినిధి):**ప్రజారోగ్య పరిరక్షణ ప్రభుత్వాలదేనని తెలంగాణ బలహీన వర్గాల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాజలింగు మోతె తెలిపారు. శనివారం పట్టణంలో ఏర్పాటు విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, నేటి పరిస్థితుల్లో వైద్యం క్రమంగా వాణిజ్య రూపం దాల్చుతోందనీ, ప్రైవేటు ఆసుపత్రుల ఖర్చులు సామాన్య ప్రజలకు అందని స్థాయికి చేరాయన్నారు. అనారోగ్యం వస్తే అప్పుల పాలవడం, ఆస్తులు అమ్ముకోవడం వంటి దుర్భర పరిస్థితులు ఎదురవుతున్నాయన్నారు. ఈ పరిస్థితికి పరిష్కారం బలమైన ప్రభుత్వ ఆరోగ్య వ్యవస్థ మాత్రమే అని తెలిపారు. అందరికీ ఉచితంగా లేదా తక్కువ ఖర్చుతో నాణ్యమైన వైద్యం అందించడం ప్రభుత్వాల కర్తవ్యం అని అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రులు ప్రజారోగ్య వ్యవస్థకు వెన్నెముకలని, కానీ చాలాచోట్ల వైద్యులు, సిబ్బంది కొరత, ఔషధాల లేమి, మౌలిక సదుపాయాల లోపం కనిపిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ లోపాలను వెంటనే ప్రభుత్వం సరిదిద్దాలన్నారు.




ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. కార్మిక వర్గం ఆరోగ్యం మరింత కీలకమని, అసంఘటిత రంగ కార్మికులు ప్రమాదకరమైన పనుల్లో పాల్గొంటున్నా సరైన వైద్య భద్రత వారికి లేదన్నారు. ఉద్యోగ ప్రదేశాల్లో భద్రతా ప్రమాణాలు, ఆరోగ్య బీమా, నిరంతర వైద్య పరీక్షలు అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలదేనని తెలిపారు. కార్మికుడి ఆరోగ్యం కాపాడితేనే ఉత్పత్తి పెరుగుతుందని, ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ బలహీన వర్గాల సంక్షేమ సంఘం రాష్ట్ర విద్యార్థి నాయకుడు లింగపెల్లి అభిలాష్ పాల్గొన్నారు.

# ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాన్ని సందర్శించిన సిద్దిపేట ఏసిపి రవీందర్ రెడ్డి



**బెజ్జంకి, డిసెంబర్ 13( మన వార్త రిపోర్టర్ )**సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలోని 2వ విడత పంచాయితీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల సామాగ్రి కేంద్రాన్ని సిద్దిపేట ఎసిపి రవీందర్ రెడ్డి సందర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేపు జరగబోయే గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల విధులకు హాజరయ్యే పోలీసులకు పలు సూచనలు చేసి,ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా,సక్రమంగా ముగిసేలా చూడాల్సిన బాధ్యత మన పోలీసులదేనని,పోలీసులు అప్రమత్తంగా ఉండి విధులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రూరల్ సిఐ శ్రీను, బెజ్జంకి ఎస్ఐ సౌజన్య , పలువురు ఎస్సై లు, కానిస్టేబుల్ లు తదితరులు పాల్గొన్నారు.

# దెందుకూరు నూతన పాలకవర్గాన్ని అభినందించిన మల్లు నంది



**మధిర,డిసెంబర్ 13(మన వార్త):**దెందుకూరు గ్రామపంచాయతీకి నూతన పాలకవర్గం ఎన్నికైంది.ఈ సందర్భంగా శనివారం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి నందినిని డిప్యూటీ సీఎం క్యాంపు కార్యాలయంలో నూతన పాలకవర్గంతో వెళ్లి దెందుకూరు సొసైటీ చైర్మన్ కోట వెంకటకృష్ణ మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా మల్లు నందిని దెందుకూరు సర్పంచ్ పగిడిపల్లి శ్రీనివాసరావు,ఉప సర్పంచ్ రాయల ఝాన్సీ,వార్డులకు ఎన్నికైన సభ్యులకు శుభాకాంక్షలు తెలిపి నూతన పాలకవర్గాని శాలువాతో ఘనంగా సత్కరించారు.అనంతరం నందిని మాట్లాడుతూ,దెందుకూరు గ్రామ పంచాయితీ అభివృద్ధికి అన్ని విధాలుగా సాహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.దెందుకూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీని విజయ తీరాల వైపు నడిపించిన కోట వెంకటకృష్ణని అభినందించారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చావా వేణు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్,దెందుకూరు గ్రామ శాఖ అధ్యక్షులు ఊట్ల రాంబాబు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శాంతియుత ఎన్నికలకు ప్రజలు సహకరించాలి




**-ఎస్ఐ యం కాశీనాథ్...**

**జహీరాబాద్, డిసెంబర్ 13 (మన వార్త):** 2 వ దశ గ్రామ పంచాయతీ ఎన్నికల దృష్ట్యా, ఎన్నికలు శాంతియుతంగా, నిష్పక్షపాతంగా జరుగడానికి సహకరించాలని ప్రజలను, రాజకీయ నాయకులను జహీరాబాద్ గ్రామీణ ఎస్ఐ యం కాశీనాథ్ కోరారు. చట్టాన్ని ఉల్లంఘించి ఎలాంటి గొడవలు, ర్యాలీలు జరుగకుండా పోలీసులకు సహకరించాలని కోరారు. ప్రతీ పోలింగ్ స్టేషన్ పరిసర ప్రాంతాల్లో 163 భారతీయ నాగరిక్ సురక్షా సంహిత (144 సిఆర్ పిసి) ప్రకారం 4 గురు అంతకంటే ఎక్కువగా గుమికూడ రాదన్నారు. డబ్బు, మద్యం, పంపిణీ నిషేధమని, ఓటరు తన ఇష్టమైన అభ్యర్థికి ఎటువంటి ఒత్తిడి లేకుండా ఓటు వేయాలని సూచించారు. ఓటర్లను బెదిరించడం, ప్రలోభ పెట్టడం వంటి చర్యలు చేయరాదని, ఎన్నికల ప్రచారం ముగిసినందున ప్రచారం నిర్వహించడం పంచాయతీ రాజ్ చట్టం 2018 ప్రకారం నేరం అన్నారు. ఓటు వేసే సమయంలో మొబైల్ ఫోన్లు, పార్టీ చిహ్నాలు, పార్టీ రంగు కండువాలు, ఇతర ప్రచార సాధనాలు తీసుకెళ్లరాదని హెచ్చరించారు. 100 మీటర్ల దూరంలో గుంపులుగా ఉండకూడదని, వాహనాలను 200 మీటర్స్ దూరంలో పార్క్ చేయాలని, 200 మీటర్స్ దూరంలో ఒక చిన్న టెంట్, 1 టేబుల్, 2 కుర్చీలు ప్రతి అభ్యర్థి తరపున ఓటర్ స్లిప్స్ పంచాలి, కానీ ప్రచారం చెయ్యరాదన్నారు. 50 వేల రూపాయల కంటే ఎక్కువ డబ్బులు దగ్గర పెట్టుకుని తిరగరాదని, ఎన్నికల ఫలితాల తరువాత సంబరాలు, భారీ సమావేశాలు పోలీస్ అనుమతి లేకుండా నిర్వహించరాదని, ప్రజలందరూ పోలీసులకు పూర్తి సహకారం అందించి ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికలను నిర్వహించుకోవాలని సూచించారు.

## ఎన్నికలు సర్పంచ్ అభ్యర్థికి గుండెపోటు ఆసుపత్రికి తరలింపు



**చిన్న శంకరం పేట డిసెంబర్ 13 ( మన వార్త ప్రతినిధి )** స్థానిక గ్రామపంచాయతీ ఎన్నికలు రెండో విడత నిర్వహించనున్నారు ఎన్నికల నామినేషన్లు స్క్రూటీని ప్రచారాలు ముగిశాయి గెలుపు ఓటమిలు తేలేది నేడే కానీ చిన్న శంకరంపేట మండలం జంగారాయి గ్రామంలో సర్పంచ్ అభ్యర్థిగా గోపాల్ రెడ్డి సంజీవరెడ్డి లు బరిలో ఉన్నారు పోటాపోటీగా ప్రచారాలు కూడా కొనసాగించారు ఆకాశమా సంజీవరెడ్డి కింద పడిపోవడంతో హుటాహుటి నా కుటుంబ సభ్యులు అభిమానులు మెదక్ ఆస్పత్రికి తరలించారు అనంతరం మెరుగైన వైద్యం కోసం హైదరాబాదులోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు ఎన్నికల బరిలో ఉన్న ఆయన గెలవడమా, ఓడిపోవడమా అనేది నేడు తెలియాల్సి ఉంది.

## ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయను ఏకగ్రీవ సర్పంచ్ గంగాధర్...



**చిన్న శంకరంపేట డిసెంబర్ 13 ( మన వార్త ప్రతినిధి)** చిన్న శంకరంపేట మండలం సంగాయిపల్లి గ్రామ సర్పంచ్ గా కరుణ గంగాధర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్తులు తనపై ఉంచిన నమ్మకాన్ని వొమ్ము చేయకుండా గ్రామాన్ని అని రంగాల్లో అభివృద్ధి పరుస్తానని గ్రామ అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతానని నాపై నమ్మకం ఉంచి గ్రామస్తులు నన్ను ఏకగ్రీవంగా సర్పంచ్ గా ఎన్నుకోవడం చాలా సంతోషంగా ఉందని వాళ్ళ నమ్మకాన్ని మమ్ము చేయకుండా అందరితో మమేకమై ఉంటూ అందరినీ కలుపుకుపోయి గ్రామాన్ని అభివృద్ధి పరిచే దిశగా ముందుకు సాగుతానని తెలిపారు.

## చిన్న శంకరంపేట లో హోరాహోరీ పోటీ...




**చిన్న శంకరంపేట డిసెంబర్ 15 ( మన వార్త ప్రతినిధి)** చిన్న శంకరంపేట మండల కేంద్రంలో గ్రామపంచాయతీ ఎన్నికలు ఇద్దరు అభ్యర్థుల మధ్య హోరాహోరీగా జరగనున్నాయి, ఎన్ఆర్ఐ చంద్రశేఖర్ పోటీ చేస్తుండగా ఆయనపై ముదిరాజ్ సంఘం నాయకుడు, ఏమ దుర్గపతి రెండు పార్టీల మద్దతుతో బరిలో ఉన్నారు, ఈ ఎన్నికల్లో మాత్రం యువత మహిళా ఓట్లే కీలకంగా మారనున్నాయి గెలుపుపై ఎవరిధీమా వారికే ఉంది స్థానిక ప్రజలు ఎవరిని గెలిపిస్తారో నేడు తేలిపోతుంది,

## వైకుంఠ ఏకాదశి మహోత్సవాల్లకు సిద్ధమవుతున్న భద్రాద్రి

**భద్రాచలం, డిసెంబర్ 13. (మన వార్త ప్రతినిధి ).** 2025 వైకుంఠ ఏకాదశి మహోత్సవాలను పురస్కరించుకుని భద్రాద్రి శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం సర్వాంగ సుందరంగా ముస్తాబు అవుతోంది. కలెక్టర్ జితేంద్ర వి పాటిల్ ఐ.ఏ.ఎస్, జిల్లా ఎస్. పి. రోహిత్ రాజ్ ఐ.పి.ఎస్, దేవస్థానం కార్యనిర్వహణాధికారి దామోదర్ రావు, సమన్వయముతో డిసెంబర్ 20న ప్రారంభమయ్యే ఈ ఉత్సవాలు పది రోజుల పాటు వైభవంగా కొనసాగనున్నాయి. ప్రతి చోట పండుగ వాతావరణం నెలకొని, భక్తి భావనతో





భద్రాచలం నగరం ప్రకాశ వంతంగా మారుతుంది. ప్రధాన కూడళ్లలో, ఆలయ మార్గాలపై స్వాగత తోరణాలు ఏర్పాటు చేస్తుతున్నారు , విద్యుత్ దీపాల కాంతులు పట్టణాన్ని కాంతుల హారంలా దేవాలయ పరిసరాలు నింపాయి. దేవస్థానం పరిసరాలను పూలతో, రంగవల్లులతో అలంకరించి, సందర్శకులను ఆకట్టుకునేలా తీర్చిదిద్దుతున్నారు. కార్యక్రమాలు ముమ్మరంగా చేపట్టి, భక్తులకు ఏ సౌకర్యం లోపించకుండా చర్యలు తీసుకుంటున్నారు. గోదావరిలో తెప్పోత్సవం ఆకర్షణగా వైకుంఠ ఏకాదశి వేడుకలకు ముందు రోజు గోదావరి నదిలో జరగనున్న తెప్పోత్సవంలో స్వామివారి సేవ ప్రధాన ఆకర్షణగా నిలువనుంది. సీతారాముల ఉత్సవ విగ్రహాలను సుందరంగా అలంకరించిన తెప్పలపై గోదావరి తీరప్రాంతంలో విహరింపజేయనున్నారు. సాయంత్రం భక్తి సాంస్కృతిక కార్యక్రమాలు, దీపాల నదీహారతలతో ఆ దృశ్యం భక్తులను ఆహ్లాదపరచనుంది. వైకుంఠ ద్వార దర్శనం ముఖ్య ఉత్సవంవైకుంఠ ఏకాదశి రోజున ప్రత్యేక వైకుంఠ ద్వార దర్శనానికి లక్షల్లో భక్తులు తరలివచ్చే అవకాశం ఉంది. ఉత్సవాలు భవ్యతకు ప్రతీకలుగా నిర్వహించేందుకు దేవస్థానం అధికారులు ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారు. భక్తుల సౌకర్యార్థం తాగునీరు, ప్రసాద వితరణ, వైద్యశిబిరాలు, పార్కింగ్ ప్రాంతాలు ఏర్పాటుచేస్తారు. భద్రతా ఏర్పాట్లు భక్తుల రద్దీకి తగినట్లు పోలీసులు భద్రతా చర్యలను కట్టుదిట్టం చేస్తారు. సీసీ కెమెరాల పర్యవేక్షణ, ప్రత్యేక ట్రాఫిక్ నియంత్రణ మరియు స్వచ్ఛంద సేవక బృందాలు పనిచేయనున్నాయి. గోదావరి ఘాట్ల వద్ద ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, అగ్నిమాపక సిబ్బంది సిద్ధంగా ఉంచుతారు. ఈ వైకుంఠ ఏకాదశి మహోత్సవాలు 09 జనవరి 2026 వరకు కొనసాగుతాయి. భక్తజనులు శ్రీ సీతారామచంద్రస్వామి వైభవాన్ని ప్రత్యక్షంగా ధ్యానించేందుకు భద్రాచలానికి భారీ ఎత్తున తరలివచ్చే ఏర్పాట్లు చేసుకుంటున్నారు. భక్తి, సంస్కృతి, ఆధ్యాత్మికత సమ్మేళనంగా ఈ వేడుకలు రాబోయే రోజులలో భద్రాద్రిని మరోసారి భక్తి జన సంద్రముగా నిలబెట్టనున్నాయి.

## మానవత్వాన్ని చాటిన సిద్దిపేట రూరల్ కానిస్టేబుల్ రాజు...

**–అత్యవసర సమయంలో రక్త దానం...**

**సిద్దిపేట జిల్లా, డిసెంబర్ 13, ( మన వార్త ప్రతినిధి )** సిద్దిపేట జిల్లా మిరుదొడ్డి మండలం మలుపల్లి గ్రామానికి చెందిన వ్యక్తి, సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా అత్యవసరంగా ఆపరేషన్ సమయంలో (బి ) పాజిటివ్ బ్లడ్ అవసరము ఉన్నదని పోలీస్ మిత్రులు ద్వారా సమాచారం తెలుసుకున్న, సిద్దిపేట రూరల్ కానిస్టేబుల్ రాజు, వెంటనే స్పందించి సిద్దిపేట ఆస్పత్రి బ్లడ్ బ్యాంక్ వెళ్లి బ్లడ్ డొనేట్ చేయడం జరిగింది. నిఈ సందర్భంగా చికిత్స పొందుతున్న అతని యొక్క కుటుంబ సభ్యులు అత్యవసర సమయంలో బ్లడ్ డొనేట్ చేసిన కానిస్టేబుల్ కు కృతజ్ఞతలు తెలిపారు.




## అర్హులందరూ ఓటు హక్కు వినియోగించుకోవాలి

**–మూడో ఫేజ్ ఎన్నికలు ముగిసే వరకూ మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉంటుంది...**

**–ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్...**

**–ఇల్లంతకుంట డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో పరిశీలన...**




**రాజన్న సిరిసిల్ల, మన వార్త డిసెంబర్ –13** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అర్హులందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ పిలుపు ఇచ్చారు. బోయినపల్లి, ఇల్లంతకుంట, తంగళ్ళపల్లి మండలాల్లో రెండో ఫేజ్ ఎన్నికలు నిర్వహించనున్న సందర్భంగా ఇల్లంతకుంట జూనియర్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని శనివారం ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్, జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు రవి కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడారు. బోయినపల్లి, ఇల్లంతకుంట, తంగళ్ళపల్లి మండలాల్లో ఈ నెల 14 వ తేదీన ఆదివారం 77 గ్రామ పంచాయతీల్లో సర్పంచ్ స్థానాలకు, 530 వార్డుల్లో ఎన్నికలు నిర్వహించ నున్నారని వివరించారు. మూడు మండలాల్లో కలిపి మొత్తం ప్రిసైడింగ్ అధికారులు 910, ఓపీఓలు 1093 మంది విధులు నిర్వర్తించనున్నారని తెలిపారు. ఎస్ ఈ సీ నిబంధనల ప్రకారం విధులు నిర్వర్తించాలని సూచించారు. బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పేపర్లు, ఇంక ఇతర సామగ్రి సరిచూసుకోవాలని సూచించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రం నుంచి పోలింగ్ కేంద్రాలకు కేటాయించిన వాహనాల్లోనే ఎన్నికల సామగ్రి తరలించాలని స్పష్టం చేశారు. ఓట్ల లెక్కింపు, పోస్టల్ బ్యాలెట్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. పోలింగ్ కేంద్రాలకు తరలివెళ్తున్న అధికారులు, సిబ్బందితో మాట్లాడారు. ఓటర్లు అందరూ తమ ఓటు హక్కు వినియోగించు కునేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఎన్నికలు నిష్పక్షపాతంగా, స్వేచ్ఛగా నిర్వహిస్తామని స్పష్టం చేశారు. మూడో ఫేజ్ ఎన్నికలు ముగిసే వరకూ మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉంటుందని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ తెలిపారు. పరిశీలనలో ఏఎస్పీ చంద్రయ్య, సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు, జడ్పీ డిప్యూటీ సీఈవో గీత, జిల్లా సహకార అధికారి రామకృష్ణ, నోడల్ అధికారి భారతి, తహసీల్దార్ ఫరూఖ్, ఎంపీడీఓ శశికళ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కొత్తకొండ సర్పంచ్ గా సిద్ధమల్ల రమాదేవిరమేష్ గెలుపు..

**–కొత్తకొండ గ్రామాన్ని మంత్రుల సహకారంతొ అభివృద్ధి చేస్తాని...**

**సిద్దిపేట జిల్లా, డిసెంబర్ 13, ( మన వార్త ప్రతినిధి)** హుస్నాబాద్ నియోజకవర్గంలోని భీమదేవరపల్లి మండలం కొత్తకొండ గ్రామసర్పంచ్ గా బీజేపీ అభ్యర్థి సిద్ధమల్ల రమాదేవిరమేష్ ఘన విజయం సాదించారు. ఈ సందర్భంగా నిస్వార్థ సేవ నిజాయితీకి మారుపేరు రమాదేవిరమేష్ అభివృద్ధి సమాజ సేవ ఉన్నత విద్యావంతురాలు నిత్యం ప్రజలతో మమేకం అవుతూ సర్పంచ్ గా విజయం సాధించారు. హనుమకొండ జిల్లా కొత్తకొండ గ్రామపంచాయతీ సర్పంచ్ గా కొత్తకొండ వీరభద్ర స్వామి ఆశీస్సులతో సిద్ధమల్ల రమాదేవిరమేష్ గెలుపొందారు. ఉన్నత విద్యావంతురాలు సమాజ అభివృద్ధి లక్ష్యంగా సమసమాజ స్థాపన ధ్యేయంగా అడుగులు వేస్తున్నారు. గతంలో గ్రామానికి అనేక సామాజిక సేవా కార్యక్రమాలు గ్రామ పెద్దల ఆశీస్సులు నిండుగా ఉన్నాయని, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఆశీస్సులు పుష్కలంగా ఉన్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ ఫలాలు మరియు విద్యారంగ అభివృద్ధికి విశేషమైన కృషి సిసి రోడ్ల నిర్మాణం ఇందిరమ్మ ఇండ్లు అనేక వంటి సంక్షేమ పథకాలు అర్హులకు అందే విధంగా చేయడంలో తన వంతు పాత్ర పోషిస్తానని తెలిపారు. కొత్తకొండ ఆలయాన్ని కేంద్ర రాష్ట్ర మంత్రులతొ మాట్లాడి ఆలయ అభివృద్ధికి తోడ్పాడుతానన్నారు. అంతేకాకుండా గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకు వెళ్లడానికి కృషి చేస్తానని చెబుతున్నారు. అంతేకాకుండా గ్రామంలో ఉన్న సమస్యలను అధికారులతో చర్చించి మాట్లాడి రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో సమస్యలు లేని గ్రామంగా తీర్చిదిద్దుతానని కొత్తకొండ గ్రామాన్ని హనుమకొండ జిల్లాలో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని గ్రామానికి అధిక నిధులు తీసుకువచ్చి గ్రామాన్ని గ్రామ ప్రజల యొక్క నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని అభివృద్ధి అంటే ఏమిటో చూపెడతానని. ఈ సందర్భంగా తెలియజేశారు సర్పంచ్ గా గెలిపించిన ప్రజలకు అభివృద్ధి చేసి చూపించి పుట్టిన ఊరు రుణం తీర్చుకుంటారని తెలుపడం జరిగింది. అంతేకాకుండా విద్య వైద్యం వ్యవసాయ రంగాలకు అధిక ప్రాధాన్యం ఇస్తానని మరియు జాతీయ అవార్డులు సాధించేవరకు పోరాటం చేస్తానని తెలియజేయడం జరిగింది అంతేకాకుండా కేంద్ర నిధులు రాష్ట్ర నిధులు ఆపే హక్కు ఎవరికీ లేదని నిధులు దుర్వినియోగం కాకుండా సద్వినియోగం చేస్తా అని తెలియజేశారు.




## పల్లె దవాఖానలో ఆకస్మిక తనిఖీ చేసిన ఇంచార్జి కలెక్టర్



**–రోగులతో మాట్లాడి వైద్య సేవలపై ఆరా...**

**రాజన్న సిరిసిల్ల, మన వార్త డిసెంబర్ – 13** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలోని పల్లె దవాఖానలో ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా వైద్యులు, సిబ్బంది హాజరు రిజిస్టర్, ఓపీ రిజిస్టర్, మందులు ఇచ్చే గది, వ్యాక్సిన్లు, మందుల స్టోర్ రూంలో పరిశీలించారు. ఆసుపత్రి ఆవరణ మొత్తం శుభ్రంగా ఉండాలని ఆదేశించారు. వైద్యానికి వచ్చిన పలువురు రోగులతో మాట్లాడి సేవలపై ఆరా తీశారు. డాక్టర్, సిబ్బంది అందుబాటులో ఉంటూ.. రోగులకు మెరుగైన వైద్య అందించాలని సూచించారు.

## నవోదయ ఎంట్రన్స్ పరీక్ష ప్రశాంతం



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసెంబర్ 13 (మన వార్తా ప్రతినిధి )** భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో శనివారం జరిగిన నవోదయ విద్యాలయం, పాలేరు లో 6వ తరగతిల్లో ప్రవేశం కొరకు జరిగిన ఎంట్రన్స్ పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు జిల్లా విద్యాశాఖాధికారి శ్రీమతి బి. నాగలక్ష్మి జిల్లా స్థాయి పరిశీలకులు జెవిఎస్ ఎస్టీ , 2025 ఆర్. సాంబశివరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఎంట్రన్స్ పరీక్షకు 1852 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా 1472 మంది విద్యార్థులు హాజరై 380 మంది విద్యార్థులు గైర్హాజర్ అయ్యారు.

## ఘనంగా పంబా అరట్టు ఉత్సవం..



**సిద్దిపేట జిల్లా, డిసెంబర్ 13, ( మన వార్త ప్రతినిధి )** సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో పంబా అరట్టు ఉత్సవం ఘనంగా నిర్వహించడం జరిగిందని అయ్యప్ప స్వాములు తెలిపారు. ఈ సందర్భంగా అయ్యప్ప దేవస్థానం నుండి అయ్యప్ప ఉత్సవ విగ్రహాలను నగర పురవీధులో ఊరేగింపు చేసి హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువులో ప్రత్యేక అభిషేకాలు చేసి తిరిగి దేవాలయంలో పునఃప్రవేశం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అయ్యప్ప స్వాములకు అన్న ప్రసాదం చేయడం జరిగినదన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మెన్ ఆకుల వెంకట్, అధ్యక్షులు సుద్దాల చంద్రయ్య, సురేందర్ రెడ్డి, శివరామ్, శివ, సంపత్,నవీన్,ప్రవీణ్, శ్రీకాంత్, కోకంటి రవి, ఒగ్గోజు సదానందం, ఒగ్గోజు వెంకన్న, మాటూరి గోపి, నర్సింగ్, వంగ రాజిరెడ్డి, ఆలయ ప్రధాన అర్చకులు పోలోజు భానుమూర్తి,రామక పవన్ శర్మ, నాయకులు జిల్లా గ్రంథాలయ చైర్మన్ కేడం లింగమూర్తి, సింగిల్ విండో చైర్మెన్ బొలిశెట్టి శివయ్య, మాజీ మున్సిపల్ చైర్మెన్ ఆకుల రజిత,చిత్తారి రవి, మాజీ కౌన్సిలర్లు చిత్తారీ పద్మ, వాల సుప్రజ నవీన్, వలపు రాజు , పున్న సధి అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

## ఎంపీడీఓ కార్యాలయంలో తనిఖీ చేసిన జిల్లా వ్యయ పరిశీలకులు



**ముస్తాబాద్,** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా ఎంపీడీఓ కార్యాలయంలో జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు రాజ్ కుమార్ శనివారం తనిఖీ చేశారు. ముస్తాబాద్ ఎంపీడీఓ కార్యాలయంలో పరిశీలించారు. అక్కడ అధికారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎంపీడీఓ, ఎంపీఓ, సహాయ వ్యయ పరిశీలకులతో సమావేశమయ్యారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ తదితరులు పాల్గొన్నారు.

## సారంపల్లిలో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన ఇంచార్జి కలెక్టర్




**రాజన్న సిరిసిల్ల, మన వార్త డిసెంబర్ – 13** రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో రెండో ఫేజ్ ఎన్నికలు నిర్వహించనున్న సందర్భంగా తంగళ్ళపల్లి మండలంలోని సారంపల్లి గ్రామ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాన్ని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ కేంద్రంలో ఓటు వేసేందుకు చేసిన ఏర్పాట్లను సందర్శించారు. పోలింగ్ కేంద్రం పరిధిలో ఎందరు ఓటర్లు ఉన్నారో అడిగి తెలుసుకున్నారు. వృద్ధులు, దివ్యాంగులకు కోసం సిద్ధం చేసిన వీల్ చైర్, ఇతర సౌకర్యాలు పరిశీలించారు. ఓటింగ్, పూర్తి అయిన తర్వాత చేపట్టాల్సిన చర్యలపై అధికారులకు సూచనలు చేశారు.పరిశీలనలో సీపీఓ శ్రీనివాసాచారి, తహసీల్దార్ జయంత్, ఎంపీడీఓ లక్ష్మీనారాయణ, ఎంపీఓ, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ధర్మారం గ్రామసర్పంచ్ గా గోపగోని తిరుపతి..

**–స్వార్థ సేవ నిజాయితీకి మారుపేరు గోపగోని తిరుపతి...**
**–అభివృద్ధి సమాజ సేవ ఉన్నత విద్యావంతుడు నిత్యం ప్రజలతో మమేకం...**



**సిద్దిపేట్ జిల్లా, డిసెంబర్ 13, ( మన వార్త ప్రతినిధి** )హుస్నాబాద్ నియోజకవర్గం భీమదేవరపల్లి మండలం ధర్మారం గ్రామపంచాయతీ సర్పంచ్ గా గోపగోని తిరుపతి గెలుపొందారు. ఈ సందర్భంగా ఉన్నత విద్యావంతుడు సమాజ అభివృద్ధి లక్ష్యంగా సమసమాజ స్థాపన ధ్యేయంగా అడుగులు వేస్తున్నాడు. గతంలో గ్రామానికి అనేక సామాజిక సేవా కార్యక్రమాలు గ్రామ పెద్దల ఆశీస్సులు నిండుగా ఉన్నాయన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ఆశీస్సులు పుష్కలంగా ఉన్నాయని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ ఫలాలు విద్యారంగ అభివృద్ధికి విశేషమైన కృషి సిసి రోడ్ల నిర్మాణం ఇందిరమ్మ ఇండ్లు అనేక వంటి సంక్షేమ పథకాలు అర్హులకు అందే విధంగా చేయడంలో తన వంతు పాత్ర పోషిస్తానని తెలిపారు. అంతేకాకుండా గ్రామాన్ని అభివృద్ధి పథంలో తీసుకు వెళ్లడానికి కృషి చేస్తానని చెబుతున్నాడు అంతేకాకుండా గ్రామంలో ఉన్న సమస్యలను అధికారులతో చర్చించి మాట్లాడి రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో సమస్యలు లేని గ్రామంగా తీర్చిదిద్దుతానని ధర్మారం గ్రామాన్ని హనుమకొండ జిల్లాలో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని గ్రామానికి అధిక నిధులు తీసుకువచ్చి గ్రామాన్ని గ్రామ ప్రజల యొక్క నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని అభివృద్ధి అంటే ఏమిటో చూపెడతానని ఈ సందర్భంగా తెలియజేశారు. సర్పంచ్ గా గెలిపించిన ప్రజలకు అభివృద్ధి చేసి చూపించి పుట్టిన ఊరు రుణం తీర్చుకుంటారని తెలుపడం జరిగింది. అంతేకాకుండా విద్య వైద్యం వ్యవసాయ రంగాలకు అధిక ప్రాధాన్యం ఇస్తానని మరియు జాతీయ అవార్డులు సాధించేవరకు పోరాటం చేస్తానని తెలియజేయడం జరిగింది అంతేకాకుండా కేంద్ర నిధులు రాష్ట్ర నిధులు దుర్వినియోగం కాకుండా సద్వినియోగం చేస్తా అని తెలియజేశారు.

## వెంకటియా తండా నుంచి సర్పంచ్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ తరఫున మలోత్ పద్మా

**–ప్రజల నమ్మకమే నాబలం, మీ ఆశీర్వాదమే విజయ సాధనం...**

**భద్రాద్రి కొత్తగూడెం. డిసెంబర్ 13.( మన వార్త ప్రతినిధి).** చంద్రుగొండ మండలంవెంకటియా తండా గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానానికి కాంగ్రెస్ పార్టీ తరపున మలోత్ పద్మ ఈ సందర్భంగా




గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువతులు ఊరేగుతూ బ్యాట్ గుర్తుపై ఓటు వేస్తామని మలోత్ పద్మకు మద్దతు ప్రకటించారు. మలోత్ పద్మా మాట్లాడుతూ  గ్రామాభివృద్ధి, ప్రజల సంక్షేమం, స్త్రీ సాధికారత తన ప్రధాన లక్ష్యాలని తెలిపారు. “వెంకటియా తండా అభివృద్ధిలో నా జీవితాన్నే అర్పిస్తాను. ప్రజల నమ్మకానికి తగ్గట్లుగా పారదర్శక పాలన అందిస్తా” అని ఆమె చెప్పారు. తండాకు తగిన రహదారులు, తాగునీటి సౌకర్యాలు, శుభ్రతా కార్యక్రమాలు, యువతకు ఉపాధి అవకాశాల కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. “ప్రజల విశ్వాసం నాకు అత్యంత బలం. ఈ ఎన్నికలలో మీ ఆశీర్వాదం నాకు గెలుపు తెస్తుంది” అని తెలియజేసారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు బానోత్ బాబూలాల్ మాజీ సర్పంచ్ మాలోత్ లక్ష్మణ్ మాజీ ఎంపీటీసీ మాలోత్ పద్మ సర్పంచ్ అభ్యర్థి మరియు స్థానిక ప్రముఖులు వ్యాఖ్యానిస్తూ, పార్టీ పతాకాన్ని మళ్లీ ఎగురవేయాలంటే ప్రజలంతా ఏకతాటిపై రావాలని పిలుపునిచ్చారు. “మలోత్ పద్మ ఓ నిబద్ధత గల సామాజిక కార్యకర్త. ఆమె విజయం తండా ప్రజల విజయం అవుతుంది” అని పలువురు నేతలు అన్నారు. వేదికను ఆనందోల్లాసంతో నింపిన కాంగ్రెస్ కార్యకర్తలు నినాదాలతో మార్మోగించారు. రాబోయే ఎన్నికల్లో ప్రజలు పెద్ద ఎత్తున మలోత్ పద్మకు మద్దతు ఇస్తారని స్థానికులు విశ్వాసం వ్యక్తం చేశారు.

## గ్రామ అభివృద్దే లక్ష్యం – ఉడెం దయాకర్ రెడ్డి..




**–అందరికీ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటా...**
**–ఉంగరం గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించండి...**

**సిద్దిపేట జిల్లా, డిసెంబర్ 13, ( మన వార్త ప్రతినిధి** )సిద్దిపేట జిల్లా కొండపాక మండలం రాంపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా ఉడెం దయాకర్ రెడ్డి బరిలో ఉన్నారు. శనివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ నాకు కేటాయించిన ఉంగరం గుర్తుపై ప్రజలందరూ మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించగలరని కోరారు. గ్రామంపై, గ్రామ సమస్యలపై పూర్తి అవగాహన ఉందని, సమస్యల పరిష్కారం దిశగా ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగుతానని తెలిపారు. గ్రామంలో విద్య ,వైద్యం, ఉపాధి కల్పనతో పాటు మౌలిక సదుపాయాలను సమకూరుస్తానని, గ్రామ అభివృద్ధి, ప్రజాసేవ లక్ష్యమని తెలిపారు.

## యూపీ మాజీ సీఎం అఖిలేష్ యాదవ్ తో చిర్రా రవీందర్ యాదవ్ భేటీ

**–తాజా రాజకీయ అంశాలపై సుదీర్ఘంగా చర్చ...**
**–రవీందర్ యాదవ్ యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్న అఖిలేష్ యాదవ్...**
**హైదరాబాద్ వచ్చిన సందర్భంగా మర్యాద పూర్వకంగా సమావేశం** వచ్చే ఎన్నికల్లో భారాస అధికారంలోకి రాబోతుందని



వివరించిన రవీందర్ యాదవ్నినికేటీఆర్ నాయకత్వంలో జీహెచ్ఎంసీ ఎన్నికల్లో విజయం సాధిస్తామని ధీమానినిశేరిలింగంపల్లి డిసెంబర్ 13 (వన వార్త ప్రతినిధి)ని నినిఉత్తర్ ప్రదేశ్ మాజీ సీఎం, సమాజ్ వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ తో శేరిలింగంపల్లి యువనేత, భారాస సీనియర్ నాయకులు చిర్రా రవీందర్ యాదవ్ భేటీ అయ్యారు. హైదరాబాద్ పర్యటనకు వచ్చిన సందర్భంగా శనివారం నాడు ఉదయం ఆయనను కలిసి తాజా రాజకీయాలపై చర్చించారు. రవీందర్ యాదవ్ తో కొద్దిసేపు ముచ్చటించారు. అలాగే రవీందర్ యాదవ్ యోగ, క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే ఏఐ సమ్మిట్ లోనూ పాల్గొనాలని కోరగా, రవీందర్ యాదవ్ ఆయనతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు కృష్ణుడి ప్రతిమను అందించారు. శాలువాతో అఖిలేష్ యాదవ్ ను సత్కరించారు. ముఖ్యంగా తెలంగాణలో భారాస అధికారంలోకి రాబోతున్నట్లుగా రవీందర్ యాదవ్ అఖిలేష్ యాదవ్ కు వివరించినట్లుగా వెల్లడించారు. కేటీఆర్ నాయకత్వంలో జీహెచ్ ఎంసీ ఎన్నికల్లో ఘన విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్ చేసిన అభివృద్ధి తెలంగాణ ప్రజలకు కనిపిస్తుందని, కాంగ్రెస్ చేస్తున్న అరాచక పాలనను గ్రేటర్ ప్రజలు జీహెచ్ఎంసీ ఎన్నికల్లో చూపిస్తారని స్పష్టం చేశారు. రానుంది భారాస పాలన అని రవీందర్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు.

## మహేష్ చెలిమెల జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహణ



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా డిసెంబర్ 13 మన వార్త :**మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో తుర్కపల్లి బొల్లారం 190 డివిజన్‌కు చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకుడు, మలిదశ తెలంగాణ ఉద్యమంలో చురుకైన ఉద్యమకారుడు అయిన మహేష్ చెలిమెల జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.నిఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మహేష్ చెలిమెలకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, పార్టీ బలోపేతానికి ఆయన అందిస్తున్న సేవలను అభినందించారు. ప్రజా సమస్యలపై ఎప్పుడూ ముందుండే యువ నాయకుడిగా మహేష్ చెలిమెల గుర్తింపు సంపాదించుకున్నారని ఎమ్మెల్యే ప్రశంసించారు.నిఏ ఆపదలో ఉన్నా నేనున్నా అనే నినాదాన్ని మాటల్లోనే కాకుండా చేతల్లో చూపిస్తూ, ప్రజలకు నమ్మకంగా నిలుస్తున్న నాయకుడిగా మహేష్ చెలిమెల యువతకు స్ఫూర్తిగా మారుతున్నారని నాయకులు తెలిపారు. రోజురోజుకీ ప్రజల హృదయాల్లో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంటూ, బలమైన శక్తిగా ఎదుగుతున్నారని పేర్కొన్నారు.ఆరోగ్యంతో, దీర్ఘాయుష్షుతో, ప్రజాసేవలో మరెన్నో మైలురాళ్లు అధిగమిస్తూ, రాజకీయంగా ఇంకా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు హృదయపూర్వకంగా ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు జగదీష్ గౌడ్, రాము యాదవ్, అమీనాద్దీన్, అనిల్ కిషోర్, జావీద్, ప్రశాంత్ రెడ్డి, హేమంత్ పటేల్, అరుణ్, ఉస్మాన్, సురేష్ రెడ్డి, కార్తీక్, రషీద్, హఫీజ్, సాయి గౌడ్, సురేష్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని జన్మదిన వేడుకలను విజయవంతం చేశారు.

## దివ్యాంగులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలి..




**–సిద్దిపేట జిల్లా వికలాంగుల జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ సుతారి రమేష్...**

**సిద్దిపేట జిల్లా, డిసెంబర్ 13, ( మన వార్త ప్రతినిధి** )సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం కేంద్రంలో ని దివ్యాంగులకు పోలింగ్లో ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలని ఎన్నికల అధికారులకు సిద్దిపేట జిల్లా వికలాంగుల జాయింట్ యక్షన్ కమిటీ కన్వీనర్ సుతారి రమేష్ ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. శనివారం ఆయన స్థానిక సంస్థల ఎన్నికల్లో దివ్యాంగులకు పోలింగ్ కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు లేకుండా క్యూలైన్లో నిలబడకుండా నేరుగా ఓటు వేసేలా ఎన్నికల అధికారులు సహకరించాలని, దివ్యాంగులకు వృద్ధులకు వీల్ చైర్ సౌకర్యం కల్పించాలనీ విజ్ఞప్తి చేసారు. దివ్యాంగులందరూ తమ ఓటును ఉపయోగించుకోవాలని సుతారి రమేష్ ప్రకటనలో కోరారు.

## అయ్యప్ప స్వామి అరట్టు మహోత్సవంలో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్...



**వేములవాడ డిసెంబర్ 13 (మన వార్త** )వేములవాడ పట్టణంలోని తిప్పాపూర్ లో గల అయ్యప్ప స్వామి ఆలయంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి వారి ఆరట్టు ఉత్సవంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారుడస్వామి వారిని దర్శించుకొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. స్వామి వారి ఆశీస్సులతో ప్రజలంతా సంతోషంగా ఉండాలని వేడుకొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో జోరుగా చేరికలు

**–కాంగ్రెస్ పార్టీలో చేరిన శభాష్ పల్లి వార్డు సభ్యులు,బీజేపీ బిఆర్ఎస్ నాయకులునికండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్....**



**వేములవాడ డిసెంబర్ 13 (మన వార్త** )రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలం శభాష్ పల్లి గ్రామంలో నూతంగా ఎన్నికైన పలువురు వార్డు సభ్యులు,బీజేపీ,బిఆర్ఎస్ నాయకులు శనివారం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.. ఈ సందర్భంగా వారికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు..

## మల్గి లో ప్రచారం చేసిన ఎమ్మెల్యే



**జహీరాబాద్, డిసెంబర్ 13 (మన వార్త):** జహీరాబాద్ నియోజకవర్గం న్యాల్కల్ మండలంలో జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్ తో కలిసి పర్యటించిన ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన మల్గి సర్పంచ్ అభ్యర్థి బడక బసమ్మ గుండప్ప ఉంగరం గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఎమ్మెల్యేతో పాటుగా మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రవీందర్ సీనియర్ నాయకులు నామ రవికిరణ్, మాజీ పట్టణ అధ్యక్షులు మొహియుద్దీన్ సర్పంచ్ అభ్యర్థి బడక బసమ్మ గుండప్ప, వార్డ్ సభ్యులు, మాజీ సర్పంచ్ జట్గొండ మారుతీ, మాజీ ఎంపీటీసీ శివానంద శ్రీపతి, మాజీ ఆత్మ కమిటీ డైరెక్టర్ బడక రాజు, బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు సిద్ధారెడ్డి, మాజీ వార్డ్ సభ్యులు చెన్ను బేగం ముజామిల్, నాయకులు మిథున్ రాజ్ , మైనార్టీ నాయకులు అఖిల్ మియా షకీల్ యువజన నాయకులు సంగమేష్, గోపాల్ సంజు పండిత్, నవీన్, సిద్ధు, శ్రీకాంత్, మారుతి మహేష్ ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ ఆలయ పరిసరాల్లో పారిశుద్ధ్య పనులు ముమ్మరం.....



**వేములవాడ డిసెంబర్ 13 (మన వార్త ప్రతినిధి)**వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో ఉన్న విఐపి రోడ్డు, చెరువు ప్రాంతాల్లో పేరుకుపోయిన చెత్తాచెదారం తొలగించే పనులను ఆలయ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది సమన్వయంతో చేపట్టారు. రాబోయే రోజుల్లో సమ్మక్క సారక్క అమ్మవార్ల జాతరకు ఆలయానికి విచ్చేసే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించారు. చెరువు పరిసరాలు, రోడ్లు, ఆలయ ప్రాంగణం శుభ్రంగా ఉంచుతూ సానిటేషన్ మెరుగుపరిచే చర్యలు చేపడుతున్నారు. భక్తులు సౌకర్యంగా, శుభ్రమైన వాతావరణంలో దర్శనం చేసుకునేలా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఆలయ అధికారులు తెలిపారు.

## రాబోయే సమ్మక్కసారలమ్మ జాతరకు వేములవాడలో విస్తృత ఏర్పాట్లు..



**వేములవాడ డిసెంబర్ 13 (మన వార్త )**రాబోయే సమ్మక్క సారలమ్మ జాతరకు వేములవాడకు తరలివచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. భక్తుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఆలయ పరిసర ప్రాంతాల్లో పలు మౌలిక సదుపాయాలను సిద్ధం చేస్తున్నారు. పార్కింగ్ ప్రాంతాల్లో తగిన విధంగా విద్యుత్ దీపాలు ఏర్పాటు చేసి, భక్తులు సేద తీరేందుకు చెరువు ప్రాంతాన్ని నీటితో నింపుతున్నారు. అదేవిధంగా క్యూలైన్లను రంగులు సక్రమంగా ఏర్పాటు చేయడంతో పాటు, శుభ్రమైన మరుగుదొడ్ల సదుపాయాలు కల్పిస్తున్నారు. భక్తులకు తాగునీరు, విశ్రాంతి మరియు భద్రతకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తిచేసి, జాతరను సజావుగా నిర్వహించేందుకు ఆలయ అధికారులు చర్యలు చేపట్టారు..

## సీనియర్ రిపోర్టర్ ను పరామర్శించిన చల్మెడ....



**వేములవాడ డిసెంబర్ 13 (మన వార్త )**వేములవాడ పట్టణానికి చెందిన సీనియర్ రిపోర్టర్ ఎంఎ మన్నాన్ తల్లి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పరామర్శించి ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేశారు. వారి వెంట సీనియర్ నాయకులు రామతీర్థపు రాజు, మాజీ కౌన్సిలర్ గోలి మహేష్, నాయకులు నీరటి మల్లేశం, వాసాల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## ప్రశాంతంగా నవోదయ ప్రవేశ పరీక్ష

**మందమర్రి, డిసెంబర్ 13 (మన వార్త ప్రతినిధి):**మండలంలోని పిఎంశ్రీ ప్రభుత్వ ఆదర్శ (మోడల్) పాఠశాలలో శనివారం జవహర్ నవోదయ ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా జరిగింది. ఈ సందర్భంగా పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్, పాఠశాల ప్రిన్సిపాల్ సారా తస్నీమ్ మాట్లాడుతూ, ఆరో తరగతి ప్రవేశం కొరకు నిర్వహించిన జవహర్ నవోదయ ప్రవేశ పరీక్షకు 283 మంది విద్యార్థులకు గాను 174 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని తెలిపారు. విద్య, వైద్య, పోలీస్ శాఖల సహాయంతో పరీక్ష సజావుగా జరిగిందన్నారు.

## కాంగ్రెస్ పాలనలో వెనుకబడ్డ అభివృద్ధి

**-పల్లెలు పచ్చగా ఉండాలంటే బిఆర్ఎస్ ప్రభుత్వం రావాలినికేసీఆర్ హయాంలోనే అన్ని రంగాల్లో అభివృద్ధి...**

**-బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే, మాజీ ప్రభుత్వ విప్ బాల్క సుమన్...**

**మందమర్రి, డిసెంబర్ 13 (మన వార్త ప్రతినిధి):**బిఆర్ఎస్ హయాంలోనే గ్రామాలు, పట్టణాలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాయని, రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో పల్లె, పట్టణం తేడా లేకుండా అభివృద్ధిలో వెనకబడి పోయాయని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే, మాజీ ప్రభుత్వ విప్ బాల్క సుమన్ ఆరోపించారు. రెండవ సాధారణ పంచాయతీ ఎన్నికలు – 2025లో భాగంగా మండలంలో జరగనున్న మూడో విడత పోలింగ్లో మండలంలో బిఆర్ఎస్ పార్టీ బలపరుస్తున్న అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ ఆయన శనివారం మండలంలోని అందుగుల పేట, సారంగపల్లి, పొన్నారం, వెంకటాపూర్ తదితర గ్రామ పంచాయతీలలో పార్టీ శ్రేణులతో కలిసి, ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా బిఆర్ఎస్ పార్టీ బలపరుస్తున్న పొన్నారం సర్పంచ్ అభ్యర్థి పెంచాల మధు, ఆదిల్ పేట్ సర్పంచ్ అభ్యర్థి గుర్రం శ్రీనివాస్ గౌడ్, అందుగుల పేట సర్పంచ్ అభ్యర్థి లౌడం శ్రీలత రాజ్ కుమార్, సారంగపల్లి సర్పంచ్ అభ్యర్థి ఆసంపల్లి సంధ్యారాణి మల్లేష్, వెంకటాపూర్ సర్పంచ్ అభ్యర్థి సెగ్గం వెంకటేష్ తదితర పార్టీ బలపరచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలతో రాష్ట్రంలో అధికారం లోకి వచ్చి ఏ ఒక్క హామీ సైతం నెరవేర్చలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ హయాంలో పల్లెలు పచ్చగా ఉండేవని, నేడు ఎక్కడ చూసినా చెత్త చెదారం తో నిండిపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పల్లెలు పచ్చగా ఉండాలంటే బిఆర్ఎస్ ప్రభుత్వం రావాలని, రాష్ట్రవ్యాప్తంగా ప్రజలందరూ కేసీఆర్ మరల అధికారంలోకి రావాలని ఆకాంక్షిస్తున్నారని తెలిపారు. బిఆర్ఎస్ హయాంలో అన్ని వర్గాల వారికి సంక్షేమం పథకాలు అందించారని, అధిక పెన్షన్, అన్ని సదుపాయాలు కల్పించారని గుర్తు చేశారు. తెలంగాణ రక్ష బీఆర్ఎస్ అని స్పష్టం చేశారు. తెలంగాణ కోసం నిత్య ఆలోచించే బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకోవాలని, బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే గ్రామ అభివృద్ధికి కట్టుబడి పని చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు డాక్టర్ రాజా రమేష్, టిబిజికేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు మేడిపల్లి సంపత్, ఆయా గ్రామాల సర్పంచ్ అభ్యర్థులు, బిఆర్ఎస్, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి



**మందమర్రి, డిసెంబర్ 13 (మన వార్త ప్రతినిధి):**రెండవ సాధారణ పంచాయతీ ఎన్నికలు – 2025లో భాగంగా మండలంలో జరగనున్న మూడో విడత పోలింగ్లో మండలంలో కాంగ్రెస్ పార్టీ బలపరుస్తున్న అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ శనివారం మండలంలోని వెంకటాపూర్, మామిడి గట్టు, పొన్నారం తదితర గ్రామ పంచాయతీలలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నోముల ఉపేందర్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బానోతు నీలయ్య లు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ బలపరుస్తున్న పొన్నారం సర్పంచ్ అభ్యర్థి మాసు సంతోష్, వెంకటాపూర్ సర్పంచ్ అభ్యర్థి కొట్టే సంపత్, మామిడి గట్టు సర్పంచ్ అభ్యర్థి గజ్జె భాను తదితర పార్టీ బలపరచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. గ్రామ సర్పంచులుగా కాంగ్రెస్ అభ్యర్థులు గెలిస్తేనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని తెలిపారు. కాంగ్రెస్ పార్టీతోనే ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు, పెన్షన్లు వివిధ సంక్షేమ పథకాలు, కాంగ్రెస్ పార్టీ అమలు చేసిన ఆరు గ్యారెంటీ పథకాలు ప్రజలకు అందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థులు, కాంగ్రెస్ నాయకులు నేరువట్ల శ్రీనివాస్, ఎండి జమీల్, ఎండి సుకూర్, ఎర్ర రాజు, మూడారపు శేఖర్, శ్రీనివాస్, మరాటి శంకర్, రాంటెంకి దుర్గమ్మ, జాడి పోచమ్మ, పాయిరాల శ్రీనివాస్, అరుణ్, కుమ్మరి తిరుపతి, జుమ్మడి శ్రీనివాస్, రెడ్డి లింగయ్య, తిరుపతి, రాజేందర్, సంతోష్ లు పాల్గొన్నారు.

## రెండోవ విడత పంచాయితీ ఎన్నికలకు భారీ బందోబస్తు

**-శాంతియుత ఎన్నికల నిర్వహణే లక్ష్యంనిరామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా...**

**మంచిర్యాల, డిసెంబర్ 13 (మన వార్త ప్రతినిధి):**రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ లలో రెండో విడుత గ్రామపంచాయతీ ఎన్నికలు ఫ్రీ అండ్ ఫేర్ ఎన్నికల నిర్వహణ లక్ష్యంగా పోలీస్ శాఖ పటిష్ట బందోబస్తు నిర్వహించడం జరిగిందని, ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా శనివారం ప్రకటనలో తెలిపారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి మంచిర్యాల జోన్ పరిధిలో బెల్లంపల్లి , కన్నేపల్లి , భీమిని, తాండూర్, నెన్నెల, కాసీపేట్, వేమనపల్లి 07 మండలాలలో 114 గ్రామపంచాయతీలు,112 పోలింగ్ కేంద్రాలలో, 724 పోలింగ్ లొకేషన్స్ లు కలవని, మొత్తం రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో 1680 మొత్తం పోలింగ్ కేంద్రాలలో సాధారణ పోలింగ్ కేంద్రాలు 1161, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు 519 కలవని వివరించారు.నినిరెండో విడుత గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో భద్రతా ఏర్పాట్లునినికమిషనరేట్ పరిధిలో డీసీపీ 02 , ఏసీపీ 07, సీఐ లు 30, ఎస్ఐ లు 95, ఏఎస్ఐలు/హెడ్ కానిస్టేబుళ్లు 270, కానిస్టేబుళ్లు 520, హోం గార్డులు 240, ఆర్మడ్ సిబ్బంది 190, క్యూఆర్టి టీమ్స్ 32,నిరూట్ మొబైల్ పార్టీలు 62, మిగతా సిబ్బంది, సుమారు 200, మొత్తంగా సుమారు 1700 మంది పోలీస్, భద్రతా సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కమిషనరేట్ పరిధిలో రెండో విడుత గ్రామ పంచాయతీ ఎన్నికలకు అవసరమైన బందోబస్తు ఏర్పాట్లు పూర్తి చేశామని, ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా ముందస్తు చర్యలు తీసుకున్నామని తెలిపారు. అనుమానిత వ్యక్తులను బైండోవర్ చేశామని, చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేసి, భద్రత కట్టుదిట్టం చేశామన్నారు. ఎక్కడైనా ఇబ్బందులు ఏర్పడితే, స్థానిక పోలీస్, డయల్ 100కు సమాచారం ఇవ్వాలని సూచించారు. ప్రజలు ప్రశాంత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోవాలని తెలిపారు. పోలీస్ సిబ్బందితో రూట్ మొబైల్స్, స్ట్రైకింగ్ ఫోర్స్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ ఏర్పాటు చేసి, ఎన్నికల ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా పటిష్టమైన చర్యలు చేపట్టినట్లు వివరించారు. కమీషనరేట్ లో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించుటకు క్రిటికల్ పోలింగ్ గ్రామాలలో ఫ్లాగ్ మార్చ్ లు నిర్వహించి, ఎన్నికలపై ప్రజల్లో భరోసా కల్పించడం జరిగిందన్నారు.




## శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య, రక్తదాన శిబిరం




**తెలంగాణస్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, డిసెంబర్ 13, మనవార్త.**శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ ఆధ్వర్యంలో శనివారం నాచారం లోని మినీ ట్రక్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రాంగణంలో ఉచిత మెగా వైద్య, రక్తదాన శిబిరాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ అధ్యక్షుడు ఉంగరాల వెంకట నరసింహారెడ్డి, డిప్యూటీ జనరల్ మేనేజర్, వై. సుదర్శన బాబు, రీజినల్ కలెక్షన్ హెడ్ ఎన్. విమల్ కుమార్ ముఖ్య అతిథులుగా హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ కస్టమర్లు, కంపెనీ ఉద్యోగులు రక్తదాన శిబిరంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుదర్శన బాబు మాట్లాడుతూ, వినియోగదారుల కోసం కంపెనీ మెగా శ్రీ స్వాగత్ ఉత్సవాన్ని నిర్వహించిందని, కంపెనీ అందించే ఆర్థిక సౌకర్యాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాహన డీలర్లు కూడా పాల్గొన్నారు.

## ఈటల రాజేందర్ విస్తృత ప్రచారం..



**ఇళ్ళందకుంట, డిసెంబర్ 13( మన వార్త ప్రతినిధి):**ఇళ్ళందకుంట మండలంలో సర్పంచ్ అభ్యర్థుల తరపున ప్రచారంలో ఎంపీ ఈటల రాజేందర్ పాల్గొన్నారు. ఇల్లందకుంట నిమండలం లోని కనగర్తి,లక్ష్మాజిపల్లి, సిరిసేడు, రాచపల్లి,సీతంపేట,వాగోడ్డురామన్నపల్లి, గడ్డివానిపల్లి,ని టేకుర్తి, గ్రామాల్లో సర్పంచ్ లుగా పోటీ చేస్తున్న బీజేపీ అభ్యర్థుల తరపున ఎంపీ ఈటల రాజేందర్ శనివారం విస్తృత ప్రచారం చేశారు.సర్పంచ్ అభ్యర్థులను,వార్డు సభ్యులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.ప్రజలు ఎప్పుడు ప్రజాస్వామ్యం, ధర్మం, న్యాయం ఇష్టపడతారు తప్ప చిల్లర వేషాలను కాదు,చిల్లర వేషాలు వేసే వారిని మట్టి కరిపిస్తారని చెప్పారు.ప్రజలారా ఇప్పటివరకు నేను మీ వెంట ఉన్నా ఇక మీదట కూడా ఉంటా, –ఐక్యతతో ఉండి బీ జేపీ గెలుపు సత్తాను చాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటు వేయండి వార్డు అభివృద్ధి చేస్తా..




**జమ్మికుంట, డిసెంబర్ 13( మన వార్త ప్రతినిధి):**ఊరిలోని వార్డులు అందంగా పరిశుభ్రంగా వుంటేనే గ్రామం బాగుంటుందని మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించండి వార్డు అభివృద్ధికి పాటుపడుతా అని వార్డు అభ్యర్థి ప్రజలను కోరుతున్నారు.మండలం లోని బిజిగిరి షరీఫ్ గ్రామ పంచాయితి లోని 1వ వార్డు అభ్యర్థిగా రాచపల్లి రమేష్, పోటీ చేస్తున్నారు.వార్డు అభివృద్ధికోసం ప్రజల సేవే లక్ష్యంగా ప్రచారంలో దూసుకుపోతున్నారు.తమకు కేటాయించిన గుర్తుల పైన ఓటు వేసి వార్డు అభివృద్ధికి పాటుపడేలా అవకాశం ఇవ్వాలని కోరారు.

# ఆదరించండి అభివృద్ధి చేస్తా..




**జమ్మికుంట, డిసెంబర్ 13( మన వార్త ప్రతినిధి):** ఊరిలోని వార్డులు అందంగా పరిశుభ్రంగా వుంటేనే గ్రామం బాగుంటుందని ఓటు వేసి ఆదరించండి వార్డు అభివృద్ధికి పాటుపడుతా అని వార్డు అభ్యర్థి ప్రజలను కోరుతున్నారు. మండలం లోని బిజిగిరి షరీఫ్ గ్రామ పంచాయితి లోని 8వ వార్డు అభ్యర్థిగా రాచపల్లి సంతోష పోటీ చేస్తున్నారు. వార్డు అభివృద్ధికోసం ప్రజల సేవే లక్ష్యంగా ప్రచారంలో దూసుకుపోతున్నారు. తమకు కేటాయించిన గుర్తుల పైన ఓటు వేసి వార్డు అభివృద్ధికి పాటుపడేలా అవకాశం ఇవ్వాలని కోరారు.

# దళితులకు సామాజిక న్యాయం కాంగ్రెస్ తోనే సాధ్యం

**పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీ కృష్ణ...**

**మంచిర్యాల, డిసెంబర్ 13 (మన వార్త ప్రతినిధి):** దళిత సమాజానికి సామాజిక న్యాయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యమని, దళితులు, బలహీన వర్గాలకు నిజమైన సాధికారత



విద్య తోనే సాధ్యమని పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీ కృష్ణ తెలిపారు. ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) ఎస్సీ విభాగం ఆధ్వర్యంలో శనివారం న్యూఢిల్లీలో అడ్వైజరీ కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కెసి వేణుగోపాల్, రాజస్థాన్ మాజీ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్, కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య, పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీ కృష్ణ తదితర జాతీయ స్థాయి కాంగ్రెస్ నాయకులు హాజరయ్యారు. జై భీమ్, జై సంవిధాన్, జై కాంగ్రెస్ నినాదంతో జరిగిన ఈ సమావేశంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరంపై విస్తృతంగా చర్చ జరిపారు. దళితులు, వెనుకబడిన వర్గాల హక్కుల పరిరక్షణకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని నేతలు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీ కృష్ణ మాట్లాడుతూ, గత ఆరు నెలలుగా దేశవ్యాప్తంగా ఎస్సీ విభాగం సమావేశాలను రాహుల్ గాంధీ, రాజేంద్ర పాల్ గౌతం లు అత్యంత చురుకుగా నిర్వహిస్తూ, దళిత సమాజాన్ని ఒక తాటిపైకి తీసుకువస్తున్నారని తెలిపారు. దళితుల సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన ఎస్సీ నేషనల్ కమిటీ లో తనను సభ్యుడిగా చేర్చినందుకు రాహుల్ గాంధీకి వంశీ కృష్ణ కృతజ్ఞతలు తెలిపారు. దళిత సమాజానికి న్యాయం కాంగ్రెస్ పార్టీ ద్వారానే సాధ్యమని, రాజ్యాంగం, డాక్టర్ అంబేద్కర్ ఆశయాలే పార్టీకి మార్గదర్శకమని స్పష్టం చేసినట్లు తెలిపారు. అలాగే, బీజేపీ, ఆర్ఎస్ఎస్ అనుసరిస్తున్న మనుస్మృతి ఆధారిత భావజాలం దేశానికి హానికరమని రాహుల్ గాంధీ హెచ్చరించారని తెలిపారు. అదేవిధంగా, రాజ్యాంగంలోని ఆర్టికల్ 21ఎ □ విద్య హక్కు రైట్ టు ఎడ్యుకేషన్ అంశంపై తాను ఇదివరకే పార్లమెంట్‌లో మాట్లాడిన విషయం గుర్తు చేశారు. దళితులు, బలహీన వర్గాలకు నిజమైన సాధికారత విద్య ద్వారానే సాధ్యమని, విద్య హక్కును బలోపేతం చేయకుండా సామాజిక న్యాయం సాధ్యం కాదని స్పష్టం చేశారు. అంబేద్కర్ ఆలోచనలను ఆధారంగా చేసుకుని దేశవ్యాప్తంగా దళితులను ఐక్యపరుస్తూ ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చిన రాహుల్ గాంధీ మార్గదర్శకత్వంలో, ప్రజాప్రతినిధిగా దళితుల సమస్యలపై దేశమంతటా తన వంతు బాధ్యతను పూర్తిగా నిర్వర్తిస్తానని తెలిపారు.

# అల్లినగరం గ్రామ పంచాయతీ లో తెలుగుదేశం విజయప్రస్తానానికి నాంది

**డాక్టర్ వాసిరెడ్డి. మధిర, డిసెంబర్13( మన వార్త):** తెలుగుదేశం పార్టీ ప్రజల గుండెల్లో నిలిచి వుందనటానికి మొదటి విడత జరిగిన పంచాయితీ ఎన్నికల్లో అల్లినగరం, పెదగోపతి గ్రామపంచాయతీలను



కైవసం చేసుకోవటవే నిదర్శనమని టిడిపి ఖమ్మం పార్లమెంటరీ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి అన్నారు. ఈరోజు స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అల్లినగరం సర్పంచ్ గా ఎన్నికైన శ్రీమతి ఆవుల కృష్ణకుమారి,ఎన్నికైన వార్డు సభ్యుల అభినందన సమావేశం, పట్టణ టిడిపి అధ్యక్షుడు మల్లాది హనుమంతరావు అధ్యక్షతన జరిగింది. కార్యక్రమంలో డాక్టర్ రామనాథం మాట్లాడుతూ స్థానిక నాయకులు వాసిరెడ్డి ఉపేంద్ర, సూర్యదేవర హనుమంతరావు మరియు కార్యకర్తల కృషి వల్లనే అల్లినగరం లో ఈ గెలుపు సాధ్యమైందని తెలుపుతూ గెలుపుకు సహకారం అందించిన కాంగ్రెస్ పార్టీ నాయకులను, సర్పంచ్ ఆవుల కృష్ణకుమారిని, గెలుపొందిన వార్డు సభ్యులను, మనస్ఫూర్తిగా అభినందించారు. దెందుకూరులో సర్పంచ్ గా పోటీచేసి 473 ఓట్లు సాధించి గట్టి పోటీ యిచ్చిన బొట్టా దేవయ్యను యిందుకు కృషి చేసిన ఐతం వెంకటేశ్వరరావు, వలీ, కట్టా నరసింహారావు తదితర నాయకులను, కార్యకర్తలను అభినందించారు. నిరాబోయే యమ్ పిటిసి, జడ్ పిటిసి, మున్సిపల్ ఎన్నికల్లో కలిసి వచ్చే పార్టీల సహకారంతో టిడిపి అన్ని స్థానాల్లో పోటీ చేస్తుందని ఈపంచాయితీ ఎన్నికలు స్ఫూర్తిగా తీసుకుని నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పోరాడాలని పార్టీని గెలుపు దిశగా నడిపించాలని పిలుపు నిచ్చారు. అల్లినగరం సర్పంచ్ ఆవుల కృష్ణకుమారి దంపతులను, గెలుపొందిన వార్డు సభ్యులను, పుష్పగుచ్ఛం, శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు చేకూరి శేఖర్ బాబు, ఐటిడిపి రాష్ట్ర మాజీ కార్యదర్శి వేమూరి సునీల్, మధిర రూరల్ టిడిపి అధ్యక్షుడు మార్నీడి పుల్లారావు, పట్టణ కార్యదర్శి చట్టు వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడు మేడా వెంకటేశ్వరరావు, పట్టణ టిడిపి మాజీ కార్యదర్శి చెరుకూరి కృష్ణారావు, వాసిరెడ్డి ఉపేంద్ర, సూర్యదేవర హనుమంతరావు, తేళ్ల శివకోటేశ్వరరావు, ఐతం వెంకటేశ్వరరావు, వలీ, దేవయ్య, కట్టా నరసింహారావు, గుర్రం సుబ్బారావు, ములకలపల్లి వినయ్, పాశం రామనాథం, రేళ్ల కృష్ణవేణి, చిర్రా నాగమణి, చెన్నం స్వామి, ఆవుల నరసింహారావు, గోసు ఉమ, గోపాలరావు,కుర్రా పావని, నీరుకొండ శ్రీనివాసరావు, మాధవరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల బందోబస్తు పై అవగాహన కల్పించిన సిఐ రేణుక....



**చిన్న శంకరంపేట డిసెంబర్ 13 ( మన వార్త ప్రతినిధి)** ఈనెల 14వ తేదీన జరిగే గ్రామపంచాయతీ ఎన్నికలకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని ఎన్నికల ప్రత్యేక పోలీసు అధికారి సిఐ రేణుక సూచించారు, చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎన్నికల బందోబస్తు వచ్చిన పోలీసులకు ఆమె అవగాహన కల్పించారు గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆమె సిబ్బందికి సూచించారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఎన్నికలకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని, గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘం జరగకుండా ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా చూడాలని ఆమె తెలిపారు, గ్రామం పై అవగాహన పొందాలని ఆమె సిబ్బందికి సూచించారు. ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో జరిగే విధంగా ప్రజలు సహకరించాలని ఎన్నికలు జరుగుతున్న సమయంలో పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్టమైన భద్రత ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు, ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై నారాయణ గౌడ్ తో పాటు వివిధ పోలీస్ స్టేషన్లో నుండి వచ్చిన సిబ్బంది పాల్గొన్నారు.

# నేతల హామీలకే పరిమితమైన లెదర్ పార్కు నిర్మాణం చేపట్టేది ఎప్పుడు

**–దళితులకు ప్రయోజనం చేకూర్చే లెదర్‌పార్క్ గురించి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆలోచన చెయ్యాలి...**

**–ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ కూరపాటి సునీల్ మాదిగ...**

**మధిర,డిసెంబర్ 13(మనవార్త):** దళిత నిరుద్యోగ యువత కోసం లెదర్ పార్క్ నిర్మాణం తక్షణమే చేపట్టారని ఎమ్మార్పీఎస్ జిల్లా




కన్వీనర్ కూరపాటి సునీల్ మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మడుపల్లిలో లెదర్ పార్కుకు కేటాయించిన స్థలాన్ని ఎమ్మార్పీఎస్ బృందం సందర్శించింది. ఈ సందర్భంగా సునీల్ మాదిగ మాట్లాడుతూ,నిరుద్యోగ దళిత వర్గాలకు ఉపాధి కల్పించేందుకు ఉమ్మడి రాష్ట్ర హయాంలో ఇరవై మూడేళ్ల కిందట అప్పటి ప్రభుత్వం ఖమ్మం జిల్లా మధిర మున్సిపాలిటీ పరిధి మడుపల్లిలో ప్రతిపాదించిన లెదర్‌పార్క్ నేతల హామీలకే పరిమితమైంది తప్ప ఇప్పటివరకు లెదర్ పార్కు నిర్మాణం జరగలేదని దళితుల్ని ఇంకా ఎన్నాళ్లు మోసం చేస్తారని సునీల్ మాదిగ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. 2002లో లెదర్ పార్క్ కు మడుపల్లిలో సర్వేనెంబర్ 701లో 26ఎకరాల స్థలాన్ని అప్పటి ప్రభుత్వం కేటాయించిందని సర్వే అనంతరం 2003లో ప్రభుత్వం లీడ్‌క్యాప్ వారికి ఆ స్థలాన్ని అప్పగిస్తూ అప్పటి కలెక్టర్ అరవింద్‌కుమార్ జీవో జారీ చేశారని తెలిపారు. ఈ పార్కు నిర్మాణం జరిగితే జిల్లా వ్యాప్తంగా చర్మకారులకు ఎంతో ప్రయోజనం కలిగి ఉండేదన్నారు. ఎన్ని ప్రభుత్వాలు మారిన ఈ పార్కు నిర్మాణంపై శ్రద్ధ చూపట్లేదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత అప్పటి సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ కూడా అమలు కాలేదు అన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంది కనుక స్థానిక ఎమ్మెల్యే డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క దళితులకు ప్రయోజనం చేకూర్చే ఈ లెదర్‌పార్క్ గురించి ఆలోచన చేయాలన్నారు. ఎన్నో ఏళ్లుగా అధికారులు, ప్రజాప్రతినిధుల చుట్టూ చెప్పులరిగేలా తిరుగుతున్నా చెప్పుల పరిశ్రమ మాత్రం ఏర్పాటు కాలేదని కనీసం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలోనైనా లెదర్ పార్కు నిర్మాణం చేపట్టాలన్నారు. 133 మందితో ఏర్పాటైన సొసైటీ సభ్యుల్లో ఇప్పటికే కొంతమంది మరణించారని వెంటనే లెదర్ పార్క్ నిర్మాణం చేయపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ అయన చేశారు. ఇప్పటికే 26 ఎకరాల భూమిలో కొంత భూమి ఆక్రమణలపాలైనట్లు తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ఆక్రమణలకు గురవుతున్న లెదర్ పార్కు స్థలాన్ని సర్వే చేసి కాపాడాలని అలాగే లెదర్ పార్క్ నిర్మించి ఈ ప్రాంత చర్మకారులకు ఉపాధి కల్పించాలని సునీల్ మాదిగ భట్టి విక్రమార్కని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మధిర మండల ఇంచార్జ్‌నిపార్శపు ఎనోక మాదిగ, ఎమ్మార్పీఎస్ ఎర్రుపాలెం మండల ఇంచార్జి నిగట్టి గుండె కిషోర్ మాదిగ, కూరపాటి సురేష్ మాదిగ,భాస్కర్ రావు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాలకు తరలివెళ్లిన ఎన్నికల సిబ్బంది...



**చిన్న శంకరంపేట డిసెంబర్ 13 ( మన వార్త ప్రతినిధి)** ఈనెల 14వ తేదీన జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా నేడుచిన్న శంకరంపేట మండల కేంద్రంలోని రాదే శ్యామ్ ఫంక్షన్ హాల్లో ఆర్ఓ,పిఓ, ఓపిఓ, లకు ఎన్నికల నిర్వహణపై పలు సూచనలు సలహాలు తెలియచేసి విధులకు హాజరైన వారికి ఎన్నికల సామాగ్రి తో పాటు బ్యాలెట్ బాక్సును అందజేశారు, స్థానిక ఎన్నికలలో 240 మంది పిఓలు 300 మంది ఓపిఓ లో హాజరైనట్లు ఎంపీడీవో తెలిపారు, ఎన్నికల సిబ్బంది బ్యాలెట్ బాక్స్ లతో వారికి కేటాయించిన గ్రామాలకు తరలి వెళ్లారు, మండలంలో 31 గ్రామపంచాయతీలు ఉండగా వాటిలో మూడు గ్రామ పంచాయతీలు ఏకగ్రీవం కావడంతో మిగతా 28 గ్రామపంచాయతీలకు ఎన్నికల కొనసాగనున్నాయి అదేవిధంగా టీ మాందాపూర్ తండా సర్పంచ్గా అశోక్ నాయక్ గబలపల్లి తండా సర్పంచ్గా అనసూయ నాయక్ సంగాయపల్లి సర్పంచిగా గంగాధర్లు ఏకగ్రీవంగా ఎన్నిక కావడంతో వారికి ఎన్నిక పత్రాలను అధికారులు అందజేశారు, ఈ సందర్భంగా ఎంపీడీవో దామోదర్ మాట్లాడుతూ మండలంలోని 28 గ్రామ పంచాయతీలకు 91 మంది సర్పంచ్ అభ్యర్థులు బరిలో ఉన్నారని, 240 వార్డులకు 580 మంది పోటీలో ఉన్నట్లు తెలిపారు, 240 మంది పిఓ లు 300 మంది ఓపిఓలు ఎన్నికల సిబ్బంది ఉన్నారని ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జరుపుకునేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన తెలిపారు. ఎన్నికల సిబ్బంది పోలింగ్ కేంద్రాల వద్దకు చేరేందుకు పోలీస్ బందోబస్తు మధ్య పంపించడం జరిగిందని అన్నారు.

# బీమా సొమ్మే ప్రాణం తీసింది...





**అనకాపల్లి జిల్లా,** డబ్బు కోసం సొంత బంధాలను కూడా తుడిచిపెట్టే స్థాయికి మనుషులు దిగజారుతున్నారని మరోసారి రుజువైంది. అనకాపల్లి జిల్లా కసింకోట మండలం కొత్తపల్లిలో జరిగిన ఈ ఘటన మానవత్వాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. బీమా పాలసీల సొమ్ము కోసం అల్లుడు తన మామను హత్య చేసి, ఆ నేరాన్ని రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించేందుకు ప్రయత్నించాడు. మృతుడు నారాయణరావు (54) పేరిట ఉన్న బీమా డబ్బులు తనకు ఇవ్వాలంటూ అల్లుడు అన్నవరం, అతని కుమారుడు ప్రసాద్ కొంతకాలంగా ఒత్తిడి తెస్తూ వచ్చారు. అయితే బీమా సొమ్ము ఇవ్వడానికి నారాయణరావు నిరాకరించడంతో వారి మధ్య విభేదాలు తీవ్రమయ్యాయి. చివరకు మామను హతమార్చితేనే డబ్బు వస్తుందన్న దురాలోచనతో అన్నవరం ఈ నెల 9వ తేదీన ఘోరానికి పాల్పడ్డాడు. కొత్తపల్లి రోడ్డుపై నారాయణరావును రాడ్డుతో తలపై కొట్టి హత్య చేసిన అనంతరం, గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో మృతి చెందినట్లు కసింకోట పోలీసులకు ఫిర్యాదు చేశాడు. మొదట పోలీసులు దీనిని రోడ్డు ప్రమాదంగా నమోదు చేశారు. అయితే గాయాల స్వభావం, పరిస్థితులపై అనుమానం కలగడంతో లోతైన దర్యాప్తు చేపట్టారు. నిపోలీసుల విచారణలో ఇది ప్రమాదం కాదని, పక్కా హత్యేనని తేలింది. అన్నవరాన్ని అదుపులోకి తీసుకుని విచారించగా బీమా డబ్బుల కోసమే మామను హత్య చేసినట్లు అతడు అంగీకరించాడని అనకాపల్లి డీఎస్పీ ఎం. శ్రావణి తెలిపారు. ఈ నేరానికి అతని కుమారుడు ప్రసాద్ కూడా సహకరించినట్లు వెల్లడించారు. డబ్బు ఆశలో సొంత మామ ప్రాణం తీసిన ఈ ఘటన కొత్తపల్లి గ్రామంలో తీవ్ర సంచలనంగా మారింది.

## డ్రై ఫ్రూట్స్ రోజూ తింటే అనారోగ్యమా?



డ్రై ఫ్రూట్స్ ఆరోగ్యానికి చాలా మంచివి.అయితే ప్రతి రోజూ డ్రై ఫ్రూట్స్ తీసుకోవడం ఆరోగ్యానికి హానికరం అంటారు. కానీ అది ఏమాత్రం నిజం కాదు. అయితే వీటిని తినడానికి సరైన సమయం తెలుసుకోవటం మంచిది.డ్రై ఫ్రూట్స్ తినేముందు వాటిని రాత్రంతా నీళ్లలో నానబెట్టి, ఉదయాన్నే పొట్టు తీసి తినాలి. ఇలా చేయడం వల్ల గింజల్లో వేడి కలిగించే గుణం తగ్గుతుంది. అలాగే ఫైటిక్ యాసిడ్ ఇంకా టానిన్ విడుదల అవుతుంది. దీని వల్ల మనం వాటి నుంచి పోషకాలు గ్రహించడం సులభమవుతుంది. ఒకవేళ మీరు వాటిని నానబెట్టడం మర్చిపోతే.. డ్రై రోస్ట్ చేసి తినడం మంచిది. ఒక ఆరోగ్యకరమైన వ్యక్తి రోజూ 15 నుండి 25 గ్రాముల డ్రై ఫ్రూట్స్ తినవచ్చునని చెబుతున్నారు.డ్రై ఫ్రూట్స్ పొద్దున్నే తినడం మంచిదని అంటున్నారు ఆరోగ్య నిపుణులు. వేడి స్వభావం కలిగిన డ్రై ఫ్రూట్స్ నీటిలో నానబెట్టి, వాటి పై తొక్క తీసి తర్వాత తినాలి. ప్రతిరోజూ 15 నుండి 25 గ్రాముల డ్రై ఫ్రూట్స్ తినవచ్చు. కానీ, వయస్సు, ఆరోగ్య పరిస్థితిలను దృష్టిలో ఉంచుకుని తింటే మంచిది. డ్రై ఫ్రూట్స్ జీర్ణక్రియ ప్రక్రియకు మద్దతునిస్తాయి. మలబద్ధకాన్ని నివారిస్తాయి. ప్రతిరోజూ ఉదయం ఖాళీ కడుపుతో డ్రైఫ్రూట్స్ తినడం మంచిదని చెబుతున్నారు. లేదంటే, సాయంత్రం స్నాక్‌గా కూడా నట్స్ తినొచ్చని సూచిస్తున్నారు. ఇలా తింటే.. ఎక్కువగా ఆహారం తినాలనే కోరిక తగ్గుతుందని చెబుతున్నారు.డ్రై ఫ్రూట్స్‌లో విటమిన్లు, మినరల్స్, ప్రొటీన్లు, ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. వీటిని క్రమం తప్పకుండా తినడం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యం బలపడుతుంది. డ్రై ఫ్రూట్స్ శక్తిని కలిగి ఉంటాయి. ఇది రోజంతా మీకు శక్తిని ఇస్తుంది. కొన్ని డ్రై ఫ్రూట్స్, ముఖ్యంగా బాదంపప్పులో విటమిన్ ఇ, ఫైబర్, ఫోలిక్ యాసిడ్ ఉంటాయి. ఇవి గుండె సంబంధిత సమస్యలను దూరం చేస్తాయి. వీటిని తీసుకోవడం వల్ల బరువు అదుపులో ఉంటుంది. ఆకలి తగ్గుతుంది. నోటి అందాన్ని కాపాడుతుంది. డ్రై ఫ్రూట్స్‌లో ఉండే ప్రొటీన్లు, మినరల్స్, క్యాల్షియం శరీర కండరాలను నిర్వహించడానికి సహాయపడతాయి.

## అల్లం టీ ఎంత మంచిదో తెలుసా?



అల్లం టీ ఎంత మంచిదో తెలుసా?అల్లం సువాసన ఒత్తిడి నుంచి మంచి ఉపశమనం కలిగిస్తుంది. అల్లం టీ తాగడం వల్ల విశ్రాంతిని, మానసిక స్థితిని మెరుగుపరుస్తుందని కొందరు పరిశోధకులు కనుగొన్నారు.కొన్ని అధ్యయనాల్లో అల్లం అధిక ఆకలిని తగ్గిస్తుందని తేలింది. ద్వారా బరువును అదుపులోకి ఉంచుకోవచ్చు. సమతుల్య ఆహారం, వ్యాయామాలతో పాటు అల్లం టీ తాగడం వల్ల బరువు వేగంగా తగ్గించడంలో సాయపడుతుంది.అల్లంలో యాంటీ ఆక్సిడెంట్లు ఉన్నాయి. రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడానికి సహాయపడతాయి. అల్లం టీ తాగడం వల్ల శరీరాన్ని ఇన్‌ఫెక్షన్‌లను నివారించగలదు. రోగనిరోధకశక్తిని మెరుగుపరచడంలో సాయపడుతుంది.అల్లం రక్తంలో చక్కెర స్థాయిలపై తగ్గించగల గుణాలు ఉన్నాయని కొన్ని అధ్యయనాలు సూచిస్తున్నాయి. అల్లం టీని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుకోవచ్చు. మధుమేహం ఉన్న వారి అల్లం టీ చాలా ప్రయోజనంగా ఉంటుంది.రక్త ప్రసరణను మెరుగుపరచడానికి చాలా అల్లం బెస్ట్ అని చెప్పవచ్చు. గుండె ఆరోగ్యానికి కూడా చాలా మంచిది. మెరుగైన రక్త ప్రసరణ కూడా రక్తం గడ్డకట్టే ప్రమాదాన్ని తగ్గించడంలో సాయపడుతుంది.అల్లంలోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు కండరాల నొప్పిని తగ్గించడంలో సాయపడతాయి. అల్లం టీని క్రమం తప్పకుండా తాగడం వల్ల కండరాల అసౌకర్యం ఉన్నవారికి మంచి ప్రయోజనకరంగా ఉంటుంది.అల్లం టీ మోషన్ సిక్‌నెస్, గర్భధారణ సమయంలో మార్నింగ్ సిక్‌నెస్, శస్త్రచికిత్స అనంతరం కలిగే వికారంను తగ్గించే సామర్థ్యం ఉంది.ఆహారం చక్కగా అరిగేలా జీర్ణక్రియకు సహాయపడుతుంది.అయితే అల్లం టీని మాత్రం ఎక్కువ కాకుండా కేవలం మితంగా మాత్రమే తీసుకోవడం ఆరోగ్యానికి మంచిది.

## గోర్లు కొరకడం వల్ల.. ఇన్ని అనారోగ్య సమస్యలా..!!



చాలా మందికి జీవితంలో ఎన్నో అనారోగ్య సమస్యలు వెంటాడుతూ ఉంటాయి. ఇలాంటి పరిస్థితులలో మనం ఆరోగ్యం పైన శ్రద్ధ తీసుకోవలసి ఉంటుంది.ముఖ్యంగా మన గోర్లలో ఎన్నో రకాల బ్యాక్టీరియాలు కూడా ఉంటాయని వైద్యుల సైతం తెలియజేస్తూ ఉంటారు..సాధారణంగా మనం రోజు మొత్తంలో చేతులను చాలాసార్లు ఎక్కడెక్కడో తాకుతూ ఉంటాము. ముఖం నుంచి శరీర భాగాలకు వరకు తాకుతూనే ఉంటాము.. అయితే ఇలా అందమైన గోర్ల క్రింద లక్షలాది సూచన క్రిములు కూడా నివసిస్తుంటాయని విషయం చాలా తక్కువ మందికి మాత్రమే తెలుసు. ముఖ్యంగా గోర్ల కింద 32 రకాల బ్యాక్టీరియాలో 28 రకాల ఫంగస్ లు వ్యాపింప చేసేటువంటి ఉంటాయని ఒక పరిశోధనలో తెలియజేశారు. ఈ పరిశోధన 2021లో జరిగింది.. కొంతమంది గోర్ల కింద నుంచి శాంపుల్స్ తీసుకొని పరీక్షించగా అందులో ఇవి బయటపడ్డాయట అయితే ఇందులో 50% నమూనాలు బ్యాక్టీరియా మాత్రమే ఉందని..6.3% ఫంగస్ను కలిగి ఉందని..43.7% బ్యాక్టీరియా ఫంగస్ మిశ్రమాలలోని సైతం కలిగి ఉన్నాయని తెలియజేశారు.ముఖ్యంగా కాలి గోర్లలో కూడా ఈ బ్యాక్టీరియా ఉంటుందని వెల్లడిరచారు.. అందుకే గోర్లు చేతులు చాలా శుభ్రపరమైనవి గా ఉంచుకోవాలి.ముఖ్యంగా మనం తినడానికి ముక్కు తుడుచుకోవడానికి లేదా ఎవరైనా కౌగిలించుకోవడానికి మన చేతులను ఉపయోగిస్తాము.. అటువంటి పరిస్థితులలో గోర్లు శుభ్రంగా ఉండాలి.. అయితే పరిశోధకులు తెలుపుతున్న సమాచారం ప్రకారం గొర్ల కింద ఉండే బ్యాక్టీరియా ఫంగస్ వంటివి హాని చేయవని తెలియజేస్తున్నారు. అయితే కొన్ని సందర్భాలలో ఈ సూక్ష్మక్రియలు చాలా బలహీనమై ఇమ్యూనిటీ పవర్ ఉన్నవారిలో ఏదైనా గాయం లేదా ఇన్ఫెక్షన్ సోకిన వారిలో ఈజీగా ప్రవేశిస్తాయని తెలుపుతున్నారు.. దీనివల్ల గోర్లు రంగు మారడం వాపు చీమునొప్పి వంటివి వస్తాయట. గోర్లను క్రమం తప్పకుండా కత్తిరిస్తూ ఉండాలి. గోర్ల కింద మురికి పేరుకుపోకుండా శుభ్రం చేసుకుంటూ ఉండాలి.. కనీసం రోజులో రెండు మూడు సార్లు అయినా చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలి.

## ఈ ఆకు రసం తాగితే నికీళ్ల నొప్పులు పరార్..!



మన పూర్వీకుల నుంచి పుదీనా వంటలలో ఎక్కువగా ఉపయోగిస్తూ ఉంటారు. ఇది రుచికి రుచి సువాసన కూడా కలిగి ఉంటుంది.. పుదిన వివిధ వ్యాధులను కూడా నయం చేయడానికి వంటలలో ఎక్కువగా ఉపయోగిస్తూ ఉంటారు.పుదీనా ఆకులు వేడి వాతావరణం లో కూడా శరీరాన్ని చాలా చల్లగా ఉంచేలా చేస్తుంది. పుదీనా ఆకులను నమ్మడం వల్ల కూడా నోటిలో ఉండేటువంటి దుర్వాసనను కూడా తొలగించేలా చేస్తుంది. అంతేకాకుండా దంతాలకు కూడా మేలు చేస్తుందని చెప్పవచ్చు. మరి పుదీనా వల్ల మరికొన్ని ప్రయోజనాలను తెలుసుకుందాం. పుదీనా ఆకు రసం నొప్పి నివారణగా పనిచేస్తుంది. ఏదైనా సందర్భంలో తలనొప్పి వచ్చినప్పుడు పుదీనా టీ తాగడం లేదా ఆకులను నమ్మలడం వల్ల వాటి నుంచి ఉపశమనం పొందవచ్చు. పుదీనా ఆకుల పేస్ట్ కీళ్ల నొప్పిలను కూడా తగ్గిస్తుంది.. పుదీనా ఆకులలో ఉండేటువంటి అమ్మినోయాసిడ్, పొటాషియం ,జింక్ వంటివి చర్మాన్ని తేమగా మృదువుగా ఉంచేలా చేస్తాయి. పుదీనా ప్యాక్ వల్ల చర్మం మీద మొటిమలు కూడా తగ్గడమే కాకుండా చర్మం కాంతివంతంగా మెరుస్తుంది. జలుబు దగ్గుతో ఇబ్బంది పడేవారు పుదీనా ఆకులను తినడం చాలా మంచిది. పుదీనా ఆకులను మరిగించి ఆ నీటితో స్నానం చేయడం వల్ల బ్యాక్టీరియా దుర్వాసన కూడా తగ్గిపోతుంది. అలాగే దురదను కూడా తగ్గించడానికి ఈ పుదీనా చాలా సహాయపడుతుంది. జీర్ణ క్రియను బలోపేతం చేయడానికి కూడా పుదీనా సహాయపడుతుంది. జుట్టు రాలిపోతుంటే రెండు మూడు రోజులపాటు పుదీనా ఆకులను బాగా నూరి తలకు పట్టించడం వల్ల జుట్టు చాలా ఒత్తుగా పెరుగుతుంది. ఏదైనా గాయాలు అయినప్పుడు లేకపోతే కాళ్ల నొప్పులతో ఇబ్బంది పడేవారు పుదీనా రసాన్ని కాళ్లకు రాసుకొని తిప్పుకోవడం వల్ల నెమ్మదిగా నొప్పులు సైతం మటుమాయం అవుతాయి.. పుదీనా ఆయిల్ తో నైనా సరే మసాజ్ వంటివి చేయించుకోవడం వల్ల మంచి లాభాలు లభిస్తాయి.

## ఓటీటీలోకి రాబోతున్న 'రాజు వెడ్స్ రాంబాయి' స్ట్రీమింగ్ తేదీ ఖరారు!




**హైదరాబాద్** తెలంగాణ ఖమ్మం జిల్లా ఇల్లెందులో జరిగిన నిజ జీవిత ఘటన ఆధారంగా రూపుదిద్దుకున్న గ్రామీణ ప్రేమకథ 'రాజు వెడ్స్ రాంబాయి' థియేటర్లలో ఘన విజయాన్ని సాధించిన విషయం తెలిసిందే. కొత్త దర్శకుడు సాయిలు కంపాటి రూపొందించిన ఈ చిత్రంలో అఖిల్ రాజ్, తేజస్విని రావు తమ సహజ నటనతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. విలన్‌గా నటించిన చైతన్య జొన్నలగడ్డ ప్రదర్శన కూడా సినిమాకు ప్రధాన బలంగా నిలిచింది.నిచాలా తక్కువ ఖర్చుతో రూపొందిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద రూ.17 కోట్లకు పైగా వసూళ్లు సాధించి నిర్మాతలకు భారీ లాభాలు అందించింది. థియేటర్లలో హిట్ అయిన ఈ చిత్రాన్ని ఇప్పుడు ఓటీటీలో చూడాలని ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.నిఈటీవీ విన్ ఈ చిత్రానికి డిజిటల్ హక్కులను పొందగా, డిసెంబర్ 19 నుండి స్ట్రీమింగ్ ప్రారంభం కానున్నట్టు సోషల్ మీడియాలో సమాచారం వైరల్ అవుతోంది. అధికారిక ప్రకటన కూడా త్వరలో వెలువడనుంది.నిడా. నాగేశ్వర్ పూజారి సమర్పణలో, ఈటీవీ విన్ ఒరిజినల్స్ డోలాముఖి సబాల్టర్న్ ఫిల్మ్స్ మాన్సూన్ టేల్స్ బ్యానర్లపై వేణు ఊడుగుల, రాహుల్ మోపిదేవి నిర్మించిన ఈ చిత్రంలో శివాజీ రాజా, అనిత చౌదరి కీలక పాత్రల్లో నటించారు. సురేష్ బొబ్బిలి అందించిన సంగీతం సినిమాకు మరింత భావోద్వేగాన్ని జతచేసింది.నిగ్రామీణ ప్రేమకథల్ని ఇష్టపడే ప్రేక్షకులకు 'రాజు వెడ్స్ రాంబాయి' ఓటీటీలో తప్పక చూడాల్సిన చిత్రం కానుంది.

# అఖండ 2 తొలిరోజు కలెక్షన్లు




**-బాక్సాఫీస్‌ను కుదిపేసిన బాలయ్య సునామీ...**

**హైదరాబాద్** నటసింహం నందమూరి బాలకృష్ణ బోయపాటి శ్రీను కాంబినేషన్ అంటే తెలుగు ప్రేక్షకులకు మాస్ మేజిక్ గ్యారంటీ. 2021లో సంచలనం సృష్టించిన 'అఖండ' తర్వాత వచ్చిన సీక్వెల్ 'అఖండ 2' ఈసారి ఆ అంచనాలను మాత్రమే కాదు, మరీ ఎక్కువగా నిలబెట్టింది. డిసెంబర్ 12న ప్రపంచవ్యాప్తంగా విడుదలైన ఈ ఫ్యాంటసీ యాక్షన్ థ్రిల్లర్ మొదటి రోజే బాక్సాఫీస్ వద్ద చరిత్ర సృష్టించింది.నినిర్మాణ సంస్థ ప్రకటించిన వివరాల ప్రకారం, ప్రీమియర్స్‌తో కలిపి మొదటి రోజే రూ. 59.5 కోట్లు వసూలు చేసి బాలకృష్ణ కెరీర్‌లోనే సరికొత్త రికార్డును నెలకొల్పింది. ఈ స్థాయి ఓపెనింగ్స్ బాలయ్యకు ఇదే తొలిసారి కావడం విశేషం. భారీ అంచనాలు, ప్రేక్షకుల ఎమోషన్, మాస్ పుల్ కలిసొచ్చి అఖండ 2ను బాక్సాఫీస్ వద్ద పూర్వం లేని స్థాయిలో దూసుకెళ్లించేలా చేశాయి.నిఅఖండ 2 కథలో దర్శకుడు బోయపాటి దేశభక్తి, ధర్మపరిరక్షణ అంశాలకు యాక్షన్, ఫ్యాంటసీని జోడించి వినూత్నంగా చూపించారు. శత్రుదేశం అయిన చైనా భారత ప్రజల దేవుడిపై విశ్వాసాన్ని కదిలించాలని ప్రయత్నించడం, ఇందుకోసం మహాకుంభమేళా సందర్భంగా వైరస్‌ను గంగలో కలపడం వంటి దుష్టచర్యలు కథలో ప్రధానాంశాలుగా నిలిచాయి.నిఈ విపత్తుకు విరుగుడైన వ్యాక్సిన్‌ను కనుగొన్న శాస్త్రవేత్త జనని ప్రమాదంలో పడిపోయినప్పుడు, హిమాలయాల్లో తపస్థాపనలో ఉన్న అఖండ ఆమె ఆర్తనాదాన్ని విని రంగంలోకి దిగుతాడు. దుష్టశక్తులపై అఖండ చేసిన సమరయాత్ర, ప్రజల ధర్మనమ్మకాన్ని ఎలా నిలబెట్టాడనే అంశాలు ప్రేక్షకులను భావోద్వేగాలకు గురి చేస్తున్నాయి.నిఅఖండ 2లో బాలకృష్ణ స్ఫూర్తిదాయకంగా, ఆధ్యాత్మిక శక్తితో నిండిన పాత్రలో మెరిసి మరోసారి అపారమైన స్పందనను తెచ్చుకున్నారు. బోయపాటి శైలి డైలాగులు, పవర్‌ఫుల్ యాక్షన్ బ్లాక్స్, పటిష్టమైన నేపథ్యం సినిమాకు అదనపు బలం చేకూర్చాయి.నిమొదటి రోజు నుంచే ఇలా సునామీ సృష్టించిన అఖండ 2, వీకెండ్‌లో ఇంకా ఎలాంటి అద్భుతాలు చూపించబోతుందో సినీ వర్గాలు ఉత్కంఠగా గమనిస్తున్నాయి.

# ఐసీసీ టికెట్ పోస్టర్‌పై పీసీబీ అసంతృప్తి




**ఇస్లామాబాద్** వచ్చే ఏడాది భారత్□శ్రీలంకల్లో జరగనున్న టీ20 ప్రపంచకప్‌కు సంబంధించిన టికెట్ అమ్మకాలు డిసెంబర్ 11 నుంచి మొదలయ్యాయి. అయితే, ఈ మెగా టోర్నీకి విడుదల చేసిన అధికారిక టికెట్ పోస్టర్‌పై పాకిస్థాన్ క్రికెట్ బోర్డు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. ప్రధాన జట్ల కెప్టెన్ల ఫోటోలు ఉన్న ఈ పోస్టర్‌లో తమ కెప్టెన్ సల్మాన్ అఘా చిత్రం లేకపోవడం పాకిస్థాన్‌కు అవమానకరమని పీసీబీ ఆరోపిస్తోంది.నిఐసీసీ పోస్టర్‌పై భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, ఆస్ట్రేలియాకు మిచెల్ మార్ష్, ఇంగ్లండ్‌కు హ్యారీ బ్రూక్, శ్రీలంకకు దసున్ శనక, దక్షిణాఫ్రికాకు ఎడెన్ మర్క్‌రమ్ చిత్రాలు మాత్రమే ఉండటం పాక్‌ను ఆగ్రహానికి గురిచేసింది. తమ జట్టూ ప్రపంచకప్‌లో ప్రధాన పోటీదారులలో ఒకటే అయినా, ప్రచార సామగ్రిలో వరుసగా విస్మరించడం అసహ్యం కలిగించిందని పీసీబీ వర్గాలు వెల్లడించాయి.నిఇదే పరిస్థితి ఇటీవల ముగిసిన ఆసియా కప్ సమయంలోనూ ఎదురైందని పీసీబీ గుర్తుచేసింది. అప్పుడు ఆసియా క్రికెట్ కౌన్సిల్‌ను ప్రశ్నించిన తర్వాతే తమ కెప్టెన్ ఫొటోను ప్రచార వీడియోలో చేర్చారని పేర్కొంది. ఇప్పుడు ప్రపంచకప్ టికెట్ పోస్టర్ విషయంలో కూడా ఇదే పరిస్థితి రావడం దృష్టిదోషమని, ఈ అంశాన్ని ఐసీసీతో తేల్చుకుని తమ కెప్టెన్ సల్మాన్ అఘా ఫొటోను పోస్టర్‌లో చేరేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నట్లు పీసీబీ స్పష్టం చేసింది.నిఫిబ్రవరి 7 నుంచి భారత్, శ్రీలంక వేదికగా ప్రారంభమయ్యే ఈ ప్రపంచకప్‌లో పాక్ జట్టు మ్యాచ్‌లన్నీ కొలంబోలో జరగనున్నాయి.

# వేలంలో ఊహించని ట్విస్ట్




**చెన్నై** అబుదాబిలో జరగబోయే ఐపీఎల్ 2026 వేలానికి ముందే మాజీ క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్ నిర్వహించిన మాక్ వేలంలో సంచలనాత్మక ఫలితాలు వచ్చాయి. మొత్తం 359 మంది ఆటగాళ్ల పేర్లు ఉన్న ఈ మాక్ వేలంలో అసలు ఐపీఎల్‌లో చూస్తామా లేదా అన్న సస్పెన్స్ మధ్య భారీ బిడ్డింగ్ జరిగింది.నిఇందులో అత్యంత పెద్ద ట్విస్ట్ ఏమిటంటే□ ఆస్ట్రేలియా ఆల్‌రౌండర్ కేమరూన్ గ్రీన్‌ను చెన్నై సూపర్ కింగ్స్ ఏకంగా రూ.21 కోట్ల రికార్డు ధరకు దక్కించుకుంది. గ్రీన్ కోసం కోల్‌కతా నైట్ రైడర్స్ గట్టిగా పోటీ పడినా చివరకు చెన్నై బిడ్డింగ్ గెలిచింది.నిఇక రెండో అత్యంత ఖరీదైన ఆటగాడిగా ఇంగ్లాండ్ స్పిన్ ఆల్‌రౌండర్ లియామ్ లివింగ్‌స్టోన్ నిలిచాడు. అతడిని ఖఖ= రూ.18.5 కోట్లకు కొనుగోలు చేసినట్టు అశ్విన్ మాక్ సెషన్‌లో తేలింది.నిఖఖ= ఈ వేలంలో మరిన్ని పెద్ద నిర్ణయాలు తీసుకుంది. ఆల్‌రౌండర్ వెంకటేష్ అయ్యర్‌ను మళ్లీ తమ జట్టులోకి రూ.17.5 కోట్లకు తీసుకుంది. ఓపెనర్ పృథ్వీ షాను కూడా రూ.5.25 కోట్లకు దక్కించుకుంది. అలాగే జానీ బెయిర్‌స్టో, బెన్ డకెట్ వంటి బ్యాటర్లు కూడా కోట్లకు చేరిన బిడ్లతో ఖఖ=లో చేరారు.నిమాక్ వేలంలో రవి బిష్ణోయ్‌పై భారీ బిడ్డింగ్ నెలకొంది. అతడిని సన్‌రైజర్స్ హైదరాబాద్ రూ.10.5 కోట్లకు తీసుకుంది. లక్నో సూపర్ జెయింట్స్ జేసన్ హోల్డర్‌ను రూ.9 కోట్లకు కొనుగోలు చేసింది.నిఢిల్లీ క్యాపిటల్స్ శ్రీలంక యువ పేసర్ మతీష పతిరానాను రూ.7 కోట్లకు తీసుకోగా, పంజాబ్ కింగ్స్ డేవిడ్ మిల్లర్‌ను రూ.4.5 కోట్లకు, రచీన్ రవీంద్రను రూ.2.25 కోట్లకు దక్కించుకుంది. లక్నో వానిందు హసరంగాను రూ.2 కోట్లకు, ఆర్‌సీబీ ముస్తాఫిజుర్ రెహమాన్‌ను రూ.3.5 కోట్లకు కొనుగోలు చేసింది.నిఇంత భారీ బిడ్లు నమోదైనప్పటికీ, ఆశ్చర్యకరంగా ఆస్ట్రేలియా మాజీ కెప్టెన్ స్టీవ్ స్మిత్, యువ ఆటగాడు జాక్ ఫ్రేజర్ మెక్‌గర్క్ ఈ మాక్ వేలంలో అమ్ముడుపోలేదు. చెన్నై అయితే జోష్ ఇంగ్లిస్‌ను రూ.2 కోట్లకు, ఆకాష్ దీప్‌ను రూ.3.25 కోట్లకు తీసుకుంది.నిఅశ్విన్ నిర్వహించిన ఈ మాక్ వేలం అసలైన వేలం రోజు ఏం జరుగుతుందా అన్న ఆసక్తిని మరింత పెంచింది.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com